వీలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలుబడుతున్న
ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక
తెలుగు మాసపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన ప్రతి మండలం నుండి విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
+91 9381910611 , 7989289492

www.prajaswecha.com

# ప్రజా స్వేచ్ఛ

PRAJA SWECHA

రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక



హైదరాబాద్ | సంచిక : 1 | సంపుటి : 8 | ఎడిటర్ : తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి | జూన్ 2024 | వెల : రూ 10/-




## నీట్‌పై మోడీ నోరెత్తరేం..

- లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్ ప్రమాదంలో పడినా కేంద్రం పట్టించుకోదా?

-మాజీ మంత్రి కేటీఆర్ విమర్శలు సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్

హైదరాబాద్

"ఒవైపు గ్రేస్ మార్కుల గందరగోళం.. మరోవైపు పేపర్ లీకేజీల వ్యవహారంతో తల్లిదండ్రుల్లో ఆందోళన ప్రధాని మోడీ పరీక్షా పే చర్చ నిర్వహించడం కాదు ఆయన, ఆయన మంత్రివర్గ సహచరులు నీట్ వ్యవహారంపై -మిగతా 2 లో

# చిన్నారి ఘటన కలచి వేసింది



- రాష్ట్ర మంత్రులు శ్రీధర్‌బాబు, సీతక్క
- పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్‌లో ఆరేండ్ల బాలికపై దాడి జరిగిన సంఘటనా స్థలం పరిశీలన
- బాధిత కుటుంబానికి రైస్ మిల్ నుంచి రూ.5.50 లక్షలు,
- రాష్ట్ర ప్రభుత్వం నుంచి మరో రూ.2.50లక్షల నష్ట పరిహారం

ప్రజా స్వేచ్ఛ- సుల్తానాబాద్


పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలం కాట్నపల్లి రైస్ మిల్లులో ఆరేండ్ల బాలికపై జరిగిన సంఘటన అమానుషమని, నిందితుడికి చట్ట ప్రకారం కఠిన శిక్ష పడేలా చర్యలు తీసుకుంటామని మంత్రులు దుదిళ్ల శ్రీధర్ బాబు, సీతక్క -మిగతా 2 లో

## మా భూములు లాక్కోవద్దు



2 లో

- మంత్రి కోమటిరెడ్డి కాన్వారును అడ్డుకున్న రింగురోడ్డు నిర్వాసితులు
- రోడ్డున పడేయొద్దంటూ వేడుకోలు



## పెరుగుతున్న గంజాయి కేసులు

- మత్తులో యువత చిత్తు
- దక్షిణాదిన రాష్ట్రంలోనే అత్యధిక వినియోగం
- కరోనా కాలం నుంచి వ్యాప్తి అధికం
- పట్టుబడుతున్నా విచ్చలవిడి రవాణా
- మత్తులో యువత.. రోజూ ఏదో ఒక దుర్ఘటన

ప్రజా స్వేచ్ఛ,-ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

కాంగ్రెస్ అసెంబ్లీ ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు గంజాయి, డ్రగ్స్ కంట్రోల్‌కు ప్రయత్నాలు చేస్తున్నా ఆశించిన స్థాయిలో ఫలితాలు రావట్లేదు. కొద్దిరోజుల క్రితం హైదరాబాద్‌లోని కమాండ్ కంట్రోల్ రూమ్‌కు వెళ్లిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అక్కడి -మిగతా 2 లో



## కృష్ణా జలాల్లో తెలంగాణ వాటాపై రాజీ లేదు

- ఎగువ రాష్ట్రాలతో వివాదాలను సామరస్యంగా పరిష్కరించుకుంటాం
- న్యాయ, సాంకేతిక నిపుణులతో మంత్రి ఉత్తమ్ సమీక్ష

హైదరాబాద్

కృష్ణా జలాల్లో తెలంగాణ వాటాపై రాజీ ప్రసక్తే లేదని రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. కృష్ణా జలాల వివాదాలకు సంబంధించి అంతర్ రాష్ట్ర సమస్యల పురోగతిని న్యాయ నిపుణులు సీ.ఎస్.వైద్యనాథన్, వి.రవీందర్ రావు, ప్రభుత్వ సలహాదారు ఆదిత్యనాథ్ దాస్, నీటిపారుదల శాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జా, ప్రశాంత్ -మిగతా 2 లో




## ఢిల్లీలో వాటర్ వార్

- చోద్యం చూస్తున్న కేంద్రం
- నీటిని విడుదల చేయని హర్యానా
- బీజేపీ అత్యుత్సాహం
- జల్‌బోర్డు కార్యాలయంపై దాడి
- కేంద్రం జోక్యం చేసుకోవాలి : ఆప్

ప్రజా స్వేచ్ఛ,-న్యూఢిల్లీ

ఢిల్లీలో నీటి సంక్షోభం తీవ్ర రూపు దాల్చింది. ఎగువన ఉన్న హర్యానా.. ఢిల్లీకి నీటిని విడుదల చేయకపోవడంతో ఢిల్లీ వాసులు ఇబ్బందులు పడుతున్నారు. అయితే బీజేపీ అత్యుత్సాహంతో యుద్ధాన్ని తలపించే పరిణామాలు చోటు చేసుకున్నాయి. మరోవైపు కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకోవాలని, ప్రధాన నీటి పైప్‌లైన్లకు పోలీసులు రక్షణ కల్పించాలని ఆప్ నేత, ఢిల్లీ మంత్రి అతిషి కోరారు. నీటి ఎద్దడిపై రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ ఢిల్లీ జల్ బోర్డు కార్యాలయం వద్ద బీజేపీ చేపట్టిన ఆందోళన హింసాత్మకంగా మారింది. పలువురు బీజేపీ కార్యకర్తలు జల్‌బోర్డు కార్యాలయాన్ని ధ్వంసం చేశారు. చత్తార్‌పూర్ ప్రాంతంలో పెద్ద సంఖ్యలో ఆ పార్టీ కార్యకర్తలు జల్ బోర్డు కార్యాలయం వద్ద నిరసనలకు దిగారు. అయితే ఈ ఘటనపై -మిగతా 2 లో


# రాహుల్ గాంధీ ఎఫెక్ట్



- రాజ్యాంగం పాకెట్ వెర్షన్‌పై ప్రజల్లో పెరుగుతున్న ఆసక్తి
- ఆర్డర్లు పెరిగాయంటున్న పబ్లిషర్లు
- లోక్‌సభ ఎన్నికల ప్రచారాల్లో.. ఈ పుస్తకాన్ని పలుసార్లు ప్రదర్శించిన కాంగ్రెస్ అగ్రనేత

ప్రజా స్వేచ్ఛ-,లక్నో :

ఇటీవల ముగిసిన లోక్‌సభ ఎన్నికల్లో భారత రాజ్యాంగం మార్పు అనే అంశం తీవ్ర చర్చకు దారి తీసింది. కేంద్రంలో బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ విస్పష్ట మెజారిటీకి మించి ఎక్కువ స్థానాలతో అధికారంలోకి వస్తే భారత రాజ్యాంగం ప్రమాదంలో పడుతుందని కాంగ్రెస్ ప్రచారం చేసింది. రాజ్యాంగాన్నీ మారు స్తుందని హెచ్చరించింది. ఇదే విషయమై, లోక్‌సభ ఎన్నికల సమయంలో -మిగతా 2 లో



## త్యాగానికి ప్రతీక బక్రీద్

- ముస్లిం సోదరులకు సీఎం రేవంత్‌రెడ్డి శుభాకాంక్షలు

హైదరాబాద్

త్యాగానికి ప్రతీకగా జరుపుకునే బక్రీద్ (ఈద్ ఉల్ అజ్) పండుగ సందర్భంగా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఇస్లాం ప్రవక్తల్లో ఒకరైన ఇబ్రహీం అస్సలామ్, అల్లా ఆజ్ఞను -మిగతా 2 లో

# చిన్నారి ఘటన కలచి వేసింది

(మొదటి తరువాయి)

అన్నారు. ఆదివారం సుల్తానాబాద్ మండలం కాట్నపల్లి గ్రామంలోని మమత ఇండిస్ట్రీస్‌లో ఈనెల 14న ఆరేండ్ల బాలికపై దాడి జరిగిన సంఘటనా ప్రదేశాన్ని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ, ఎమ్మెల్యేలు మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, చింతకుంట విజయ రమణారావుతో కలిసి మంత్రులు పరిశీలించారు. రామగుండం సీపీ శ్రీనివాస్‌ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మంత్రులు మీడియాతో మాట్లాడారు. చిన్నారి తల్లిదండ్రులు నిద్రపోయే సమయంలో రైస్ మిల్లులో పని చేసే బీహార్‌కు చెందిన వ్యక్తి తల్లిదండ్రుల దగ్గర నుంచి పాపను ఎత్తుకెళ్లి లైంగిక దాడికి పాల్పడినట్టు తెలిపారు. ఈ సంఘటనపై సీఎం రేవంత్‌రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారని, బాధిత కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. డ్రగ్స్, మాదక ద్రవ్యాలు, గంజాయి వంటి దురలవాట్లకు గురైన వారు ఇలాంటి ఘటనలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. పోలీసు శాఖ మరింత భద్రత కల్పన, నిఘా పెంపు, డ్రగ్స్ మాదక ద్రవ్యాలు, గంజాయిపై చర్యలు తీసుకోవాలన్నారు. బాలిక అదృశ్యంపై సమాచారం అందిన వెంటనే నిమిషాల్లో పోలీసులు సంఘటనా స్థలానికి వచ్చి తనిఖీలు చేసి విచారించి నిందితుడిని పట్టుకున్నారని తెలిపారు. చిన్నారి బాలికను ఆ కిరాతకుడు దారుణంగా హత్య చేయడమనేది ప్రభుత్వం చాలా తీవ్రంగా పరిగణించిందన్నారు. ఈ కేసులో నిందితుడికి ఫాస్ట్ ట్రాక్ కోర్టులో త్వరితగతిన శిక్ష పడే విధంగా ఆధారాలు ప్రవేశపెట్టడం జరుగుతుందని అన్నారు. బాధిత కుటుంబానికి సంబంధిత రైస్ మిల్లు నుంచి రూ.5.50లక్షలు, రాష్ట్ర ప్రభుత్వం తరపున మరో రూ.2.50లక్షలు చిన్నారి కుటుంబానికి అందించాలని నిర్ణయించారు.

# కృష్ణా జలాల్లో తెలంగాణ వాటాపై రాజీ లేదు

(మొదటి తరువాయి)

పాటిల్‌తో ఆదివారం హైదరాబాద్‌లో మంత్రి సమీక్ష నిర్వహించారు. కృష్ణా జలాల వివాదాల ట్రిబ్యునల్ – 2 (కేడబ్ల్యూడీటీ), సుప్రీంకోర్టు ముందు నడుస్తున్న కేసుల స్థితిగతుల్ని న్యాయవాదులు ఈ సందర్భంగా మంత్రికి వివరించారు. ప్రస్తుతమున్న పరిస్థితుల్లో రాష్ట్ర వాటాను సాధించుకునేందుకు ఎలా వెళ్లాలనే అంశంపై సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 2015లో ఆంధ్రప్రదేశ్‌తో కుదిరిన ఒప్పందం తాత్కాలికమేననీ, అది కేవలం ఆ ఏడాదికి సంబంధించినది మాత్రమేనని తెలిపారు. ఏక పక్షంగా కుదిరిన ఆ ఒప్పందాన్ని తెలంగాణ అంగీకరించబోదని స్పష్టం చేశారు. న్యాయస్థానాల్లో వివాదం తేలే వరకు 50:50 నిష్పత్తిని అడ్-హాక్‌మెజర్‌గా సవరించాలని వి పాటిల్‌తో ఆదివారం హైదరాబాద్‌లో మంత్రి సమీక్ష నిర్వహించారు. కృష్ణా జలాల వివాదాల ట్రిబ్యునల్ – 2 (కేడబ్ల్యూడీటీ), సుప్రీంకోర్టు ముందు నడుస్తున్న కేసుల స్థితిగతుల్ని న్యాయవాదులు ఈ సందర్భంగా మంత్రికి వివరించారు. ప్రస్తుతమున్న పరిస్థితుల్లో రాష్ట్ర వాటాను సాధించుకునేందుకు ఎలా వెళ్లాలనే అంశంపై సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 2015లో ఆంధ్రప్రదేశ్‌తో కుదిరిన ఒప్పందం తాత్కాలికమేననీ, అది కేవలం ఆ ఏడాదికి సంబంధించినది మాత్రమేనని తెలిపారు. ఏక పక్షంగా కుదిరిన ఆ ఒప్పందాన్ని తెలంగాణ అంగీకరించబోదని స్పష్టం చేశారు. న్యాయస్థానాల్లో వివాదం తేలే వరకు 50:50 నిష్పత్తిని అడ్-హాక్‌మెజర్‌గా సవరించాలని కేడబ్ల్యూడీటీ ముందు తమ వాదనలను బలంగా వినిపించాలని మంత్రి ఆదేశించారు. సుప్రీంకోర్టులో అవార్డు పెండింగ్‌లో ఉన్నందున ఎగువ రాష్ట్రాలైన మహారాష్ట్ర, కర్ణాటకలతో సమస్యలను చర్చల ద్వారా సామరస్యంగా పరిష్కరించుకోనున్నట్టు పేర్కొన్నారు. ఈ ఏడాది ఫిబ్రవరి 2న తెలంగాణ శాసనసభలో చేసిన తీర్మానం మేరకు కృష్ణా బేసిన్‌లోని ఏ ప్రాజెక్ట్‌ను ఏపీకి అప్పగించబోమని మంత్రి స్పష్టం చేశారు. ప్రభుత్వ నిర్ణయాల మేరకు కృష్ణా వాటా రక్షణకు న్యాయ నిపుణులు, అధికారులు తగిన చర్యలు చేపట్టాలని సూచించారు.

# పెరుగుతున్న గంజాయి కేసులు

(మొదటి తరువాయి)

అధికారులతో సమీక్ష నిర్వహించారు. నార్కోటిక్స్ బ్యూరో పనితీరుపై ఆరా తీశారు. డ్రగ్స్ నియంత్రణకు ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ కేటాయించిన నేపథ్యంలో ఉక్కుపాదం మోపాలని ఆదేశించారు. ప్రత్యేక అధికారులను సైతం నియమించారు. టీఎస్ న్యాబ్‌లో ఖాళీల భర్తీకి కూడా సీఎం చర్యలు తీసుకున్నారు. కానీ గంజాయి వ్యాప్తి మాత్రం తగ్గటం లేదు. తద్వారా తలెత్తే దుష్పరిణామాలూ తగ్గట్లేదు.

**గ్రామగ్రామానికీ గంజాయి వ్యాప్తి..**

ఒకప్పుడు పట్టణాలకే పరిమితమైన గంజాయి సేవనం ఇప్పుడు ఊరూరా పాకింది. ముఖ్యంగా కరోనా దగ్గర నుంచి దీని వ్యాప్తి అధికమైంది. చాలా ప్రాంతాల్లో, గ్రామాల్లో సైతం గంజాయి లభిస్తోంది. గంజాయి లభించని చోట డ్రగ్స్, హెరాయిన్, వైట్నర్ వంటివి కూడా తీసుకుంటున్నారు. ఖమ్మం లాంటి నగరాల్లోని శివారు ప్రాంతాల్లో యువత ఎక్కువగా గంజాయి సేవిస్తోంది. ఖమ్మం శివారులోని గొల్లగూడెం, రామన్నపేట ఇటుకబట్టీలు, ఇటు అల్లీపురం, బోనకల్ రోడ్డుల్లో గంజాయిని విచ్చలవిడిగా యువత సేవిస్తున్నారు. దాదాపు రాష్ట్రమంతటా ఇదే పరిస్థితి నెలకొన్నది. యువత బానిసలుగా మారుతోంది. మత్తులో వేగంగా బైక్‌లు నడుపుతూ ప్రమాదాలు కొని తెచ్చుకుంటున్నారు. ఒకప్పుడు పేదల పిల్లలే ఎక్కువగా గంజాయికి బానిసయ్యేవారు. ఇప్పుడు వారికన్నా ఎక్కువ అప్పర్ మిడిల్ క్లాస్ యువత బానిసలవుతున్నట్టుగా తెలుస్తోంది. చదువుల్లో మెరిట్‌గా ఉన్న అనేక మంది పిల్లలు డ్రగ్స్‌కు బానిసలై తల్లిదండ్రులను తీరని వేదనకు లోను చేస్తున్న ఉదంతాలు అనేకం వెలుగు చూస్తున్నాయి. నగరాలు, పట్టణాలు, గ్రామాలు, గిరిజన తండాలు, పలు కాలనీల్లో అనేక చోట్ల గంజాయి మత్తులో యువత పరస్పరం దాడులు చేసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో సీపీఐ(ఎం) ఖమ్మం జిల్లా కమిటీ గంజాయి నియంత్రణపై ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేలా ఆందోళనలు చేపట్టాలని నిర్ణయించింది.

**2018 నుంచి ఖమ్మం జిల్లాలో నమోదైన గంజాయి కేసులు**

%42018లో 10 గంజాయి కేసులు నమోదు కాగా 32 మందిని అరెస్టు చేశారు. రూ.90 లక్షల విలువైన 135 కిలోల గంజాయి పట్టుబడింది.

42019లో 25 కేసులు నమోదు కాగా 75 మందిని అరెస్టు చేశారు. రూ.1.99 కోట్ల విలువైన 1,741 కిలోల గంజాయిని పట్టుకున్నారు.

42020లో 27 కేసులు నమోదు చేశారు. 63 మంది అరెస్టు కాగా రూ.76 లక్షల విలువైన 980 కేజీల గంజాయిని పట్టుకున్నారు.

4కరోనా లాక్‌డౌన్ ఎక్కువకాలం ఉన్న తర్వాత 2021లో 41 కేసులు నమోదు చేశారు. 134 మందిని అరెస్టు చేయగా రూ.5.19 కోట్ల విలువైన 3,540 కేజీల గంజాయి పట్టుబడింది.

42022లోనూ 41 కేసులు నమోదయ్యాయి. 107 మందిని అరెస్టు చేశారు. రూ.64 లక్షల విలువైన 491 కేజీల గంజాయిని పట్టుకున్నారు.

42023లో రూ.1.29 కోట్ల విలువైన 872 కేజీల గంజాయిని పట్టుకున్నారు. 41 కేసులు నమోదు చేసి 68 మందిని అరెస్టు చేశారు.

4ఈ ఏడాది ఇప్పటికే 17 కేసులు నమోదు కాగా 67 మంది అరెస్టు అయ్యారు. రూ.37 లక్షల విలువైన 78 కేజీల గంజాయిని పట్టుకున్నారు.

# మా భూములు లాక్కోవద్దు

**– మంత్రి కోమటిరెడ్డి కాన్వాయ్‌ను అడ్డుకున్న రింగురోడ్డు నిర్వాసితులు**
**– రోడ్డున పడేయొద్దంటూ వేడుకోలు**



ప్రజా స్వేచ్ఛ-నల్గొండ కలెక్టరేట్

రింగ్ రోడ్డు నిర్మాణం కోసం తమ భూములను లాక్కోవద్దని కోరుతూ రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కాన్వాయ్‌ని ఆదివారం నిర్వాసితులు అడ్డుకొని ఆందోళన చేపట్టారు. నల్లగొండ జిల్లా కనగల్ మండలం ధర్వేశిపురం రేణుకా ఎల్లమ్మ దేవి బ్రహ్మోత్సవాలకు హాజరయ్యేందుకు వెళుతున్న కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి కాన్వాయ్‌ని నిర్వాసితులు అడ్డుకున్నారు. తమ బతుకులు రోడ్డున పడేయొద్దంటూ మంత్రిని వేడుకున్నారు. ఈ సందర్భంగా నిర్వాసితులు మాట్లాడుతూ.. రెండు నెలలుగా తమకు న్యాయం చేయాలని వేడుకుంటున్నా ఎవరూ తమను పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అలైన్‌మెంట్ 3 ప్రకారం కాకుండా అలైన్‌మెంట్ 1 ప్రకారం రింగురోడ్డును నిర్మించి తమ ఇండ్లు, ప్లాట్లకు రక్షణ కల్పించాలని కోరారు. అయితే ఇప్పటికే రోడ్డు నిర్మాణ ప్రక్రియ పూర్తైందని మంత్రి చెప్పడంతో నిర్వాసితులు ఆందోళన వ్యక్తం చేశారు.

మంత్రి పేరు రాసి ఆత్మహత్య చేసుకుంటా : కవిత, కేశరాజుపల్లి, భూనిర్వాసితురాలు అలైన్‌మెంట్ 3 ప్రకారం రింగ్ రోడ్డు నిర్మిస్తే మంత్రి వెంకట్‌రెడ్డి పేరు రాసి ఆత్మహత్య చేసుకుంటా. తనకు ఎస్ఎల్‌బీసీ వద్ద 201 గజాల ప్లాటు ఉంది. దాన్ని కట్నం కింద రూ.30 లక్షలకు తన అల్లునికి ఇచ్చా. ప్రస్తుతం రింగ్ రోడ్డు నిర్మాణం వల్ల ప్లాటు మొత్తం పోతుండటంతో అల్లుడు తన బిడ్డను పుట్టింటికి పంపించాడు. ఇప్పుడు మ్నేం చేయాలో తెలియక ఆందోళన చెందుతున్నాం. తమకు న్యాయం చేయాలి.

మంత్రికి తప్పుడు సమాచారం : విజయలక్ష్మి, భూనిర్వాసితురాలు రింగ్ రోడ్డు నిర్మాణం వల్ల జరుగుతున్న నష్టంపై కొంతమంది మంత్రి వెంకట్‌రెడ్డికి తప్పుడు సమాచారం అందిస్తున్నారు. అలైన్‌మెంట్ 3 ప్రకారం రోడ్డు నిర్మాణం చేపడితే 2800 ప్లాట్లు, 200 ఇండ్లు కోల్పోవాల్సి వస్తుంది. అయితే మంత్రి మాత్రం కేవలం 60 మందికి మాత్రమే నష్టం కలుగుతుందని చెప్పడం హాస్యాస్పదంగా ఉంది. మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తమకు సమయం ఇస్తే మూడు వేల మంది నిర్వాసితులతో కలుస్తాం. తనకు మెడికల్ కళాశాల ఎదుట 400 గజాల ప్లాటు ఉంది. ప్రస్తుతం ఇక్కడ గజం ధర రూ.20,000. ప్రభుత్వం మాత్రం నష్టపరిహారం కింద గజానికి నాలుగైదు వేలు ఇస్తే ఎలా? అప్పులు చేసి ప్లాటును కొనుగోలు చేస్తే.. అప్పు కూడా తీర్చకముందే ఆ ప్లాటు పోయే పరిస్థితి వచ్చింది. రింగ్ రోడ్డు నిర్మాణంపై పునరాలోచన చేయకపోతే ఆత్మహత్యే శరణ్యం

# నీట్‌పై మోడీ నోరెత్తరేం..

(మొదటి తరువాయి)

స్పందించాలి" అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారకరామారావు (కేటీఆర్) అన్నారు. ఈ మేరకు ఆదివారంనాడాయన ఓ బహిరంగలేఖ విడుదల చేశారు. నీట్ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులను శిక్షించాలని డిమాండ్ చేశారు. కష్టపడి చదివిన విద్యార్థులకు నష్టం జరగకుండా చూడాలని కోరారు. బీహార్‌లో రూ.30 లక్షల చొప్పున నీట్ ప్రశ్నాపత్రాలు విక్రయించారనీ, పదుల సంఖ్యలో అరెస్టులు జరుగుతున్నట్టు వార్తలు వస్తున్నా కేంద్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నదని విమర్శించారు. గతంలో ఎప్పుడూ లేని విధంగా నీట్ ఎగ్జామ్‌లో ఏకంగా 67 మందికి ఫస్ట్ ర్యాంక్ రావటం అనేక అనుమానాలకు తావిస్తున్నదన్నారు. దానిలోనూ ఒకే సెంటర్ నుంచి ఎనిమిది మంది విద్యార్థులు ఏకంగా 720 మార్కులు సాధించడం చూస్తే.. పేపర్ లీకేజీ వ్యవహారం ఏ స్థాయిలో జరిగిందో అర్థమవుతున్నదని పేర్కొన్నారు. ఒక్క మార్కు తేడాతోనే విద్యార్థుల ర్యాంకులు మారిపోతాయనీ, ఎంతోమంది అవకాశాలు కోల్పోతారని గుర్తుచేశారు. పరీక్షా ఫలితాలను 10 రోజులు ముందుకు జరిపి, సరిగ్గా ఎన్నికల ఫలితాల రోజే ప్రకటించటం కూడా అనేక సందేహాలకు తావిచ్చిందన్నారు. లక్షల మంది విద్యార్థులు ఎన్ని ఫిర్యాదులు చేసిన కేంద్రం స్పందించలేదనీ, పలువురు ప్రముఖులు సుప్రీంకోర్టులో కేసు వేసినా ఒక్క వివరణ కూడా ఇవ్వలేదన్నారు. సుప్రీంకోర్టు జోక్యం చేసుకునేంత వరకు కేంద్రం ఈ అంశాన్ని పట్టించుకోకపోవటం అందరికీ ఆశ్చర్యం కలిగిస్తుందన్నారు. సుప్రీంకోర్టు ప్రశ్నించిన తర్వాత కూడా నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ) చిత్రమైన సమాధానాలు చెప్పిందన్నారు. ఈ ఏడాది 1563 మందికి గ్రేస్ మార్కులు కలిపినట్లు చెబుతున్నారనీ, అసలు నీట్ లాంటి ఎగ్జామ్‌లకు గ్రేస్ మార్కులు కలిపే విధానమే లేదని స్పష్టం చేశారు. తెలుగు రాష్ట్రాల నుంచి కూడా నీట్ ఎగ్జామ్‌ను పెద్దసంఖ్యలో విద్యార్థులు రాశారనీ, నీట్‌లో జరిగిన గ్రేస్ మార్కులు, పేపర్ లీకేజీ ఆరోపణల కారణంగా వారంతా నష్టపోయే ప్రమాదం ఉందన్నాయి.

# రాహుల్ గాంధీ ఎఫెక్ట్

(మొదటి తరువాయి)

కాంగ్రెస్ అగ్రనాయకుడు రాహుల్ గాంధీ మోడీ ప్రభుత్వంపై విమర్శలు గుప్పిస్తూ ఒక పాకెట్ వెర్షన్ భారత రాజ్యాంగాన్ని పలు సందర్భాలలో ప్రదర్శించాడు. విలేకరుల సమావేశంలోనూ ఈ పాకెట్ వెర్షన్‌ను చూపించాడు. ఇప్పుడు ఆ 'చిన్నపాటి' రాజ్యాంగ పుస్తకం ఇప్పుడు ప్రజలంద రిలోనూ ఆసక్తిని పెంచుతున్నది. సుమారు 20 సెంటీమీటర్ల పొడవు, 9 సెంటీమీటర్ల వెడల్పుతో ఉన్న ఆ భారత రాజ్యాంగ పుస్తకం పాకెట్‌లో పెట్టుకొని సులువుగా ఎక్కడికైనా తీసుకెళ్లొచ్చు. కాగా, ఈ చిన్నపాటి రాజ్యాంగం పుస్తకాన్ని ఒక కంపెనీకి చెందిన ప్రచురణకర్తలు తొలుత 2009లో ముద్రించారు. ఇలా పాకెట్ వెర్షన్‌ను ముద్రించాలన్న ఆలోచన సుప్రీంకోర్టు న్యాయవాది గోపాల్ శంకరనారాయణన్ నుంచి వచ్చిందనీ, దానిని లాయర్లకు సులువుగా వారి కోర్టు పాకెట్‌లలో సరిపోయేలా ముద్రించాలని ఆయన సూచించారని సదరు ప్రచురణ సంస్థకు చెందిన ఒక డైరెక్టర్ సుమీత్ మాలిక్ చెప్పారు. " మొదటి ఎడిషన్‌ను 2009లో ప్రారంభించాం. ఇప్పటి వరకు ఈ పుస్తకానికి సంబంధించి దాదాపు 16 ఎడిషన్లు ప్రచురించబడ్డాయి. ఏండ్లుగా, అనేక మంది లాయర్లు, జడ్జిలు ఈ కాపీలను కొంటున్నారు. రాంనాథ్ కోవింద్ భారత రాష్ట్రపతిగా అయిన సందర్భంలో ఆయనకు భారత ప్రధాని మోడీ కూడా ఇదే కాపీని అందించారు" అని సుమీత్ మాలిక్ అన్నారు. ఈ పుస్తకాన్ని ప్రముఖులు ఒకరికొకరు బహుమతిగా కూడా ఇచ్చుకున్నారని చెప్పారు.

# ఢిల్లీలో వాటర్ వార్

(మొదటి తరువాయి)

బీజేపీ నేత రమేష్ బిధూరి స్పందించారు. ప్రజల ఆగ్రహం కట్టలు తెంచుకుంటే ఏమైనా చేయగలరని మరింత రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారు. కేంద్రం జోక్యం చేసుకోవా ఢిల్లీలో నీటి సంక్షోభ పరిస్థితి మెరుగుదలకు కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకోవాలని ఢిల్లీ మంత్రి అతిషి కోరారు. హర్యానాలోని తమ ప్రభుత్వంతో బీజేపీ చర్చించి ఢిల్లీ ఎక్కువ నీరు పొందేలా చూడాలని అన్నారు. ఢిల్లీలోని ప్రధాన పైప్‌లైన్లకు భద్రత కల్పించేందుకు పోలీస్ సిబ్బందిని నియమించాలని కోరుతూ ఆదివారం ఢిల్లీ పోలీస్ కమిషనర్ సంజరు అరోరాకు మంత్రి లేఖ రాశారు. సోనియా విహార్ నుండి దక్షిణ ఢిల్లీ ప్రధాన పైప్‌లైన్‌లో లీకేజీ ఏర్పడిందని తెలిపారు. దక్షిణ ఢిల్లీ మొత్తానికి నీరందించే ఈ పైప్‌లైన్ లీకేజీ వెనుక ఏదో కుట్ర ఉన్నట్లు ఆ లేఖలో పేర్కొన్నట్లు చెప్పారు. అయితే ఇది ఆరోపణలు, ప్రత్యారోపణలు, నీచరాజకీయాలకు సమయం కాదని అన్నారు. ఈ పరిస్థితిలో కేంద్రం జోక్యం చేసుకోకపోతే పరిస్థితి మరింత తీవ్రమవుతుందని అన్నారు. తమ నీటి నిర్వహణ బృందం ఆరు గంటల పాటు శ్రమించి పైప్‌లైన్ లీకేజీని సరిచేసిందని ఈ సమయంలో ఆరు గంటల పాటు నీటి సరఫరాను నిలిపివేయాల్సి వచ్చిందని తెలిపారు.

# త్యాగానికి ప్రతీక బక్రీద్

(మొదటి తరువాయి)

శిరసావహించి తన కుమారుడిని సైతం బలి ఇచ్చేందుకు సిద్ధం కావడాన్ని స్మరిస్తూ ప్రపంచ వ్యాప్తంగా ముస్లింలు ఈ పండుగ జరుపుకుంటున్నారని గుర్తు చేశారు. ప్రవక్తల అచంచలమైన దైవ భక్తి, త్యాగ నిరతికి ఈ పండుగ అద్దం పడుతుందని పేర్కొన్నారు. జీవితంలో ఎదురయ్యే సమస్యలకు భయపడకుండా, దేవునిపై విశ్వాసంతో, సన్మార్గంలో జీవనం సాగించాలని ఈ పండుగ మానవాళికి గొప్ప సందేశాన్ని ఇస్తుందని తెలిపారు. తమకు ఉన్న దాంట్లో నుంచే ఇతరులకు పంచిపెట్టడాన్ని మించిన దాతృత్వం మరొకటి లేదనే స్ఫూర్తిని చాటి చెబుతోందని సీఎం అభిప్రాయపడ్డారు. ఇదిలా వుండగా మాజీ ఎంపీ వి. హనుమంతరావు జన్మదినాన్ని పురస్కరించుకుని సీఎం రేవంత్‌రెడ్డి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# స్మార్ట్ ఫోన్ వలన లాభాలు, నష్టాలు వివరంగా ఇలా ఉన్నాయి



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి

**లాభాలు:**

1. సమాచార సులభత: స్మార్ట్ ఫోన్‌ల ద్వారా ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉన్న సమాచారాన్ని త్వరగా పొందవచ్చు.
2. కమ్యూనికేషన్: ఫోన్ కాల్స్, మెసేజింగ్, వీడియో కాల్స్ వంటి సౌకర్యాలు అందుబాటులో ఉంటాయి.
3. మంచి అప్లికేషన్లు: విద్య, ఆరోగ్యం, వినోదం, వ్యాపారం తదితర రంగాల్లో అనేక ఉపయోగకరమైన అప్లికేషన్లు అందుబాటులో ఉంటాయి.
4. జీపీఎస్, నావిగేషన్: మార్గదర్శకంగా గూగుల్ మ్యాప్స్ వంటి సర్వీసులు వినియోగించడం ద్వారా తేలికగా గమ్యస్థానానికి చేరవచ్చు.
5. సోషల్ మీడియా: ఫేస్‌బుక్, ట్విట్టర్, ఇన్‌స్టాగ్రామ్ వంటి సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్స్ ద్వారా స్నేహితులు, కుటుంబ సభ్యులతో అనుసంధానం కొనసాగించవచ్చు.
6. విద్యా వనరులు: ఆన్‌లైన్ కోర్సులు, ఈ-బుక్స్, వీడియో లెక్చర్లు వంటి విద్యా వనరులను పొందవచ్చు.
7. ఎంటర్‌టైన్‌మెంట్: సంగీతం, వీడియోలు, గేమ్స్, పుస్తకాలు, న్యూస్ వంటి వినోద వనరులు అందుబాటులో ఉంటాయి.

**-నష్టాలు:**

1. ఆసక్తి : స్మార్ట్ ఫోన్‌లలో ఎక్కువ సమయం గడపడం వల్ల ఇతర పనుల పట్ల ఆసక్తి తగ్గుతుంది.
2. అరోగ్య సమస్యలు: ఎక్కువ సమయం ఫోన్‌కి అతుక్కుని ఉండటం వల్ల కంటి సమస్యలు, మెడ నొప్పి, వేళ్ల నొప్పులు, రేడియేషన్ కారణంగా అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తవచ్చు.
3. నిద్రలేమి: రాత్రిపూట ఎక్కువగా ఫోన్ ఉపయోగించడం వల్ల నిద్రలేమి సమస్యలు తలెత్తవచ్చు.
4. వ్యక్తిగత సంబంధాలపై ప్రభావం: ఫోన్‌లపై ఎక్కువ సమయం గడపడం వల్ల కుటుంబ సభ్యులు, స్నేహితులతో సమయం గడపడం తగ్గి, వ్యక్తిగత సంబంధాలు దెబ్బతింటాయి.
5. సైబర్ భద్రతా సమస్యలు: సైబర్ క్రైమ్‌లు, హ్యాకింగ్, డేటా లీక్, ఫిషింగ్ వంటి సమస్యలు ఎదురవుతాయి.
6. ఆర్థిక వ్యయం: స్మార్ట్ ఫోన్‌లు, డేటా ప్యాకేజీలు, అప్లికేషన్ల కొనుగోళ్లు లాంటి వాటికి చాలా ఖర్చు అవుతుంది.
7. మనోవేదన: సోషల్ మీడియా ద్వారా ఇతరుల జీవన విధానాలతో పోల్చడం వల్ల మనోవేదన, ఆత్మవిశ్వాసం లోపించడం వంటి సమస్యలు తలెత్తవచ్చు

మునుపటి సరళత వలన పొందిన అనుభూతుల నుంచి దూరం: పురాతన కాలంలో మానవులు సులభంగా జీవించేవారు. అప్పుడు స్నేహితులు, కుటుంబ సభ్యులతో వ్యక్తిగతంగా సమయం గడిపేవారు. ఈ రోజుల్లో స్మార్ట్ ఫోన్‌ల వల్ల వాటి మధురానుభూతులు కోల్పోతున్నారు. ఇలా, స్మార్ట్ ఫోన్‌ల వలన లాభాలు, నష్టాలు రెండూ ఉన్నాయి. వాటిని సమర్థవంతంగా ఉపయోగించడం మన చేతుల్లో ఉంది.

# తెలంగాణ రాష్ట్రంలో విద్యా హక్కు చట్టాన్ని అమలు చేయాలి

**-ఎమ్మార్పీఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు కూరెళ్ళ రమేష్**



**ప్రజా స్వేచ్ఛ ఆలేరు ఆర్సీ :**
తెలంగాణ రాష్ట్రంలో విద్య హక్కు చట్టాన్ని వెంటనే అమలు చేయాలి ఏయిడేడు ప్రవేట్ పాఠశాలల్లో ఎస్సీ ఎస్టీ పిల్లలకు 20 శాతం సీట్లు భర్తీ చేయాలని వివిధ రాష్ట్రాల్లో విద్య హక్కు చట్టం అమల్లో ఉంది. అలానే మన తెలంగాణ రాష్ట్రంలో కూడా విద్య హక్కు చట్టాన్ని అమలు చేసి పేద పిల్లలకు ప్రైవేటు పాఠశాలల్లో ఉన్నత విద్యను అభ్యసించడానికి అవకాశం కల్పించాలని అలాగే ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత లేకుండా చూడాలని మరియు వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేసే ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలు వారు పనిచేసే ప్రాంతాల్లో నివాసం ఉండాలి వారి పిల్లలను కూడా గ్రామీణ ప్రభుత్వ పాఠశాలలో తప్పకుండా చదివేటట్లు ప్రభుత్వం చూడాలని ప్రతి మండలానికి ఒక ఎం ఈ ఓ ఉండేటట్లు చూడాలని పలు అంశాలపై ఈనెల 19 తారీఖున ఎమ్మార్పీఎస్ వేడిపాపన్న నాయకత్వలో హైదరాబాదులోని సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో రాష్ట్రస్థాయి సమావేశం ఏర్పాటు చేయనైంది. కావున ఈ సమావేశాన్ని జయప్రదం చేయడం కోసం యాదాద్రి భువనగిరి జిల్లాలోని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర జిల్లా మండలాల కమిటీలు మరియు ఎమ్మార్పీఎస్అనుబంధ విద్యార్థి యువసేన మహిళ కమిటీ సభ్యులు హాజరై ఇట్టి సమావేశం జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు కూరెల్ల రమేష్ మాదిగ పిలుపునిచ్చారు.

# ముస్లిం సహోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు

**-త్యాగానికి ప్రతీక బక్రీద్**
**-రుగ్మతలను వీడి,సన్మార్గంలో నడుద్ధాం**
**-మాజీ ఎంపీ నామ**



**ప్రజా స్వేచ్ఛ/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం**
త్యాగం, క్షమ, ధర్మం, నిబద్ధతకు ప్రతీకగా భావించే బక్రీద్ పండుగని అత్యంత భక్తి శ్రద్ధలు, ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు ఆకాంక్షించారు. .పవిత్ర బక్రీద్ పండుగను పురష్కరించుకుని ముస్లిం సోదర సోదరీమణులందరికీ ఆదివారం ఒక ప్రకటనలో పండుగ శుభాకాంక్షలు తెలిపారు. స్వార్థం, అసూయ, రాగ ద్వేషాలు వదిలేసి, మానవత్వాన్ని ఎదజల్లడమే బక్రీద్ పండుగ ఉద్ధేశాలని అన్నారు.ఈ పండగ దయాగుణాన్ని, దాన గుణాన్ని చాటిచెబుతూ ఆనందాన్ని ఇస్తుందని చెప్పారు. అల్లా ఆశీస్సులతో కుటుంబాల్లోని కలతలు, కష్టాలు, నష్టాలు తొలగిపోయి సుఖవంతమైన జీవితాన్ని గడపాలని అన్నారు. జాతి ,మత ,బీద గొప్ప అనే బేధాలను విడనాడి, ప్రేమానురాగాలను పెంపొందించి, ఆత్మీయతకు, ఆదరణకు ప్రతీకగా నిలిచేదే బక్రీద్ పండుగ అన్నారు. సమాజాన్ని సన్మార్గంలో నడిపించడం కోసం , నమ్మిన సిద్ధాంతాల కోసం కన్న పేగు బంధాన్ని సైతం బలిచ్చేందుకు సిద్ధమైన అబ్రత్ ఇబ్రహీం త్యాగనిరతిని స్ఫూర్తిగా తీసుకుని, సాటివారి కష్టాలను సామాజికంగా పంచుకుందా మని నామ అన్నారు. సమిష్టిగా ఒకరినొకరు సహకరించు కుందామని అన్నారు. ఎంతో విశిష్టత ఉన్న ఈ పండుగ మానవాళిలో ఎంతో ఐక్యతను నింపుతుందన్నారు. ప్రతి ఒక్కరూ ఈర్ష్యాద్వేషాలు విడనాడి, శాంతి సామరస్యం ,స్నేహం, ప్రేమతో ఒకరినొకరు జీవిద్దామని నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు.

# రేపు విద్యుత్ సమస్యలపై ప్రజావాణి కార్యక్రమం



**పినపాక /ప్రజా స్వేచ్ఛ**
రేపు విద్యుత్ సమస్యలపై ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లుగా విద్యుత్ శాఖ ఏఈ కావ్య తెలియజేశారు. ఆదివారం ఆమె పినపాక మండలం ఏడూళ్ల బయ్యారం క్రాస్ రోడ్ లో గల విద్యుత్ శాఖ కార్యాలయంలో మాట్లాడారు. నార్త్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ అఫ్ తెలంగాణ లిమిటెడ్ సీఎండీ ఆదేశాల మేరకు సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. కావున విద్యుత్ వినియోగదారుల సమస్యలను పరిష్కరించే దిశగా ఏడూళ్ల బయ్యారం విద్యుత్ ఉప కేంద్రం సోమవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1:00 గంటల వరకు విద్యుత్ ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. కావున వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఏమ్మైనా విద్యుత్ సమస్యలు ఉంటే సంప్రదించగలరని కోరారు

# ఆత్మకూరు(ఎం)గ్రామ పోలీస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



**ప్రజా స్వేచ్ఛ ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో నిరుపేద కుటుంబానికి చెందిన వనం సుగుణమ్మ(36) కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో మరణించగా మృతురాలి కుటుంబ ఆర్థిక పరిస్థితిని చూసి చలించిన ఆత్మకూరు(ఎం) గ్రామ పోలీస్ అసోసియేషన్ వారు బాధిత కుటుంబ సభ్యులకు 5000/- రూపాయలు నగదు సహాయం అందించి పరామర్శించడం జరిగింది.అదే విధంగా గ్రామంలో నిరుపేద కుటుంబాలకు, విద్యార్థులకు మరియు గ్రామ అభివృద్ధి కోసం మా అసోసియేషన్ యొక్క సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని అధ్యక్షా, ప్రధానకార్యదర్శులు మల్లం రమేష్, మేకపోతుల స్వామి పత్రికా ప్రకటనలో తెలియ జేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో అసోసియేషన్ సభ్యుడు ఆరే శ్రీకాంత్,నేతాజీ యువజన మండలి ప్రధాన కార్యదర్శి ఎలిమినేటి మురళీ,యువజన మండలి సభ్యులు యాస మహేందర్ రెడ్డి, గుండేగాని కిరణ్ గౌడ్,యాస సుభాష్ రెడ్డి,గడ్డం సతీష్ గౌడ్,చెరకు శివ గౌడ్, గుండెగాని వినయ్ గౌడ్ లు పాల్గొన్నారు.

# ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన ఎస్ఐ వెంకటప్పయ్య



**పినపాక/ప్రజా స్వేచ్ఛ**
బక్రీద్ పండుగ పర్వదినాన్ని పురస్కరించుకుని ఈ బయ్యారం ఎస్ఐ వెంకటప్పయ్య ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఆయన ఈ బయ్యారం పోలీస్ స్టేషన్ లో ఆదివారం మాట్లాడుతూ భారతదేశం శాంతి నిలయం అని, ఇక్కడ అన్ని మతాలు ఒక్కటే ఒకరి మనోభావాలను ఒకరు గౌరవించుకుంటు సంతోషంగా ప్రశాంతమైన వాతావరణంలో పండుగలు జరుపుకోవాలని కోరారు. అందరూ ఐక్యమత్యంతో ఎటువంటి అవాంచనీయ సంఘటనలకు తావు ఇవ్వకుండా శాంతియుతంగా మిత్ర భావంతో ప్రేమను పంచుకుంటూ పండుగ జరుపుకోవాలనీ ఆకాంక్షించారు. ఆకతాయి చేష్టలతో సోషల్ మీడియాలో వదంతులను ఉద్దేశపూర్వకంగా సృష్టిస్తే వారిని ఎటువంటి పరిస్థితుల్లో ఉపేక్షించే లేదని హెచ్చరించారు. ఏదైనా ఘటన గురించి ముందస్తు చట్టబద్ధమైన సమాచారం ఇస్తే తప్పకుండా కఠిన చర్యలు తీసుకుంటామని చట్టాన్ని మీ చేతుల్లో తీసుకోవద్దనీ సూచించారు. ఏదైనా సమాచారం ఉంటే డైల్ 100 కు సమాచారం ఇవ్వాలని కోరారు

# ఆర్థిక సహాయం అందజేత




**ప్రజా స్వేచ్ఛ -ముస్త్యాల**
09-06-2024 రోజున రాత్రి 11 గంటలకు ముస్త్యాల గ్రామం లోని మెరిండ్ల శ్రీనివాస్ గౌడ్ అనారోగ్యంతో స్వర్గస్తులైనారు. నిరుపేద కుటుంబం కావడంతో అలాగే అతనికి ముగ్గురు ఆడపిల్లలు ఉన్నారు. అని విషయం తెలుసుకున్న NRI ఉత్కం కవిత D/O ఉత్కం బాలరాజు గారు వారి కుటుంబానికి 10000/-.( phone pay ) ద్వారా మరియు కవిత స్నేహితురాలు NRI నునేముంతల సౌజన్య W/O శ్రీకాంత్ గౌడ్ 16500/- ( cash) రూపంలో ఆర్థిక సహాయం పంపించడం జరిగింది.. ఈ కార్యక్రమంలో ఉత్కం భానుచందర్ గౌడ్ , కీసర మల్లేశం గౌడ్ , తాటిపముల సంజీవులు గౌడ్ , బోల్గం భానుచందర్ గౌడ్ , పొన్నబోయిన అరవింద్ . పాల్గొన్నారు.. వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటున్నాము.




## శ్రీ మల్లికార్జున స్వామి కల్యాణ మహోత్సవం లో పాల్గొన్న ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి



**ప్రజా స్వేచ్ఛ ప్రతినిధి-ఇబ్రహీంపట్నం**

అబ్దుల్లా పూర్ మెట్టు మండలం లోని పిగిలిపూర్ గ్రామం లో శ్రీ మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవం లో ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు . ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శ్రీ మల్లికార్జున స్వామి ఆశీర్వాదం తో వర్షాలు కురావలని రాష్ట్ర ప్రజలత పాడిపంటలు సుఖసంతోషాలతో ఉండాలని స్వామి వారిని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర రోడ్డు దవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి , గుడ్డేటి ప్రవీణ్ యాదవ్ ,మారియు కిశెట్టి వెంకటేష్ , స్థానిక మండల,, మున్సిపాలిటీల ప్రజా ప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## వరంగల్ జిల్లా కలెక్టర్ ను కలిసిన కమిషనర్....



**ప్రజా స్వేచ్ఛ ప్రతినిధి/ వరంగల్ జిల్లా ప్రతినిధి:**
వరంగల్ జిల్లా కలెక్టర్ గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ సత్య శారద దేవిని బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కలు అందచేసి శుభాకాంక్షలు తెలియచేశారు.

## మృతుడు నర్సయ్య కుటుంబానికి ఆర్థిక సహాయం



**ప్రజా స్వేచ్ఛ ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం కూరెళ్ళ గ్రామంలో నాలుగు రోజుల క్రితం కూరెళ్ళ నరసయ్య మరణించారు. వారి కుటుంబాన్ని పరామర్శించిన టిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు కూరెళ్ళ గ్రామ తాజా మాజీ సర్పంచ్ భాష బోయిన ఉప్పలయ్య యాదవ్ మృతుడి కుటుంబానికి 5000 రూపాయలు హార్దిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా టిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఎరుకల స్వామి, గడ్డం అశోక్, కొత్తోజు యశ్వంత్, మోతె యాదిరెడ్డి, భాష బోయిన యాద మల్లయ్య, ఉప్పల నరసయ్య, కూరెళ్ళ రమేష్, హనుమంతుల రమేష్, ఉప్పల యాదయ్య, ఉప్పల నవీన్, తుమ్మలగూడెం సాయికిరణ్, కూరెల్ల మణికుమార్, కాకలగడ్డ సత్తయ్య, నార్కెట్పల్లి ఐలయ్య, కమ్మాలపల్లి రాములు పాల్గొనడం జరిగింది.

## సోమవారం జరిగే ప్రజావాణి రద్దు

**-జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్**



**ప్రజా స్వేచ్ఛ /భద్రాద్రి ప్రతినిధి /**
సోమవారం 17.6.2024న బక్రీద్ పండగ సందర్భంగా ప్రభుత్వ సెలవు అయినందున ప్రజావాణి కార్యక్రమం రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తెలిపారు. సెలవు కాబట్టి అధికారులు అందుబాటులో ఉండని కారణంగా ప్రజావాణి రద్దు చేయడం జరిగిందని, ప్రజలు ఇట్టి విషయాన్ని గమనించి కలెక్టరేట్ కు రావొద్దని ఆయన తెలిపారు.

## కనీస వేతన జీవోను సవరించి రోజు కూలి 600 కు పెంచాలి

**-వ్యకాస రాష్ట్ర కార్యదర్శి నారి ఐలయ్య**

**ప్రజా స్వేచ్ఛ/మిర్యాలగూడ ప్రతినిధి**

పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరలకు అనుగుణంగా కనీస వేతన జీవోను వెంటనే సవరించి వ్యవసాయ కూలి రేట్లు పెంచాలని లితెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారీ ఐలయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఆదివారం మిర్యాలగూడలో జరిగిన వ్యవసాయ కార్మిక సంఘం, నియోజకవర్గ జనరల్ బాడీ సమావేశ%శీ% లో అయన మాట్లాడుతూ 2012 సంవత్సరంలో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం కనీస వేతన జీవోను సవరించి కూలి రేట్లు పెంచిందని 2014లో ఏర్పడిన టిఆర్ఎస్ ప్రభుత్వము 10 సంవత్సరాలు, పరిపాలించిన కనీస వేతన జీవోను రెండు సంవత్సరాలకు ఒకసారి మార్చాల్సి ఉన్న మార్చకుండా కేసీఆర్ ప్రభుత్వము వ్యవసాయ కార్మికులకు తీవ్ర అన్యాయం చేసిందని ఆరోపించారు. రెండు సంవత్సరాలకు ఓసారి పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాల్సిన అవసరం ఉందని కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే వేతన జీవోను సవరించి కూలి రేట్లు పెంచుతూ గ్రామాల్లో రెవిన్యూ అధికారుల ద్వారా ప్రచారం చేసి అమలయ్యే విధంగా కృషి చేయాలని కోరారు. రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు కాంగ్రెస్ అధికారంలోకి రాగానే వ్యవసాయ పేదల కుటుంబానికి సంవత్సరానికి 12వెల రూపాయలు అందిస్తామన్న హామీ ఇచ్చారని, అధికారంలోకి వచ్చి 7 నెలలు పూర్తవుతున్న నేటికి అమలు చేయలేదని వ్యవసాయ కార్మికులకు ఇచ్చిన హామీలన్నీ వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇల్లు లేని పేదలందరికీ ఇందిరమ్మ పేరుతో ఇంటి స్థలం ఇచ్చి ఇల్లు నిర్మిస్తామని రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు చెప్పారు కానీ నేటికీ ఇళ్లస్థలాలు ఇవ్వకపోగా ప్రభుత్వ భూములలో గుడిసెలు వేసుకున్న పేదలకు పట్టాలి ఇవ్వకపోగా ఉన్న గుడిసెలను కూల్చివేసి, అక్రమ కేసులు పెట్టి ఇబ్బందులకు గురి చేయడంతో పాటు నిర్వాసితులను చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ భూములలో గుడిసెలు వేసుకున్న వారందరికీ పట్టాలిచ్చి అర్హులైన వారికి ఇల్లు నిర్మించి ఇవ్వాలన్నారు. గుడిసె వాసులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.వ్యవసాయ రంగంలోకి యంత్రాలు రావడంతో గ్రామీణ ప్రాంతాల్లో పేదలకు ఉపాధి లేక తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని యంత్రాలను నిషేధించాలని ఉన్న దానికి విరుద్ధంగా మెటీరియల్ కాంపోనెంట్ నిధులను 49 శాతానికి పెంచి కాంట్రాక్టర్లకు ఉపాధి హామీ పనులను మోడీ ప్రభుత్వం డైవర్ట్ చేస్తుందని చెప్పారు. కూలీలే ఉపాధి పనికి దూరం అయ్యే విధంగా పొమ్మనలేక పొగబెట్టిన విధంగా కొత్త కొత్త నిబంధనలను తెచ్చి, ఉపాధి హామీ చట్టాన్ని లేకుండా మోడీ ప్రభుత్వం చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు పని ప్రదేశంలో రెండు సార్లు ఫోటోలు తీయడం ఆన్లైన్లో అప్లోడ్ చేయడం బ్యాంక్ అకౌంట్ లలో వేతనాలు వేయడం ఆధార్ కార్డు బ్యాంక్ అకౌంట్ ఉపాధి జాబ్ కార్డు అనుసంధానం చేయడం పేరు మీద పనిచేసే కూలీల సంఖ్యను కుదించే ప్రయత్నం చేస్తుందన్నారు. వివిధ రాష్ట్రాలకు వేల కోట్ల రూపాయలను కేంద్ర ప్రభుత్వం చేసిన పనికి నిధులు ఇవ్వకుండా పెండింగ్లో పెట్టిందని ఫలితంగా ఉపాధి పనికి పోతే వేతనాలు రావు అనే భయం కూలీలలో పెరిగిందని దీనికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ఉద్యమాన్ని చేపడతామని తెలిపారు . ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బొజ్జ చిన్న వెంకులు మహిళా కూలీల జిల్లా కన్వీనర్ దండంపల్లి సరోజా, జిల్లా కమిటీ సభ్యురాలు పెంట మల్ల సుకన్య, ఓగోటి పూలమ్మ, రెమిడాల బిక్షం, అందుగుల హనుమంతు, నాయకులు జటంగి సైదులు, మేతరి నాగరాజు, చౌకల పిచ్చయ్య, బొమ్మగాని చిన్న వెంకటయ్య, ఆదిమల్ల ఇందిరమ్మ, గురుజ నాగమ్మ, కమలమ్మ తదితరులు పాల్గొన్నారు.




## చిన్నపాటి వర్షానికి రోడ్లపైకి చేరుతున్న వరద నీరు

**- ఇరువైపులా డ్రైనేజీలు పూడ్చివేయడంతో ప్రజలకు ఇబ్బందులు**
**- జిల్లా కలెక్టర్ ఆదేశాలను సైతం లెక్కచేయని అధికారులు**

**పినపాక/ప్రజా స్వేచ్ఛ**

పేరుకే మేజర్ పంచాయతీ గా ఉన్న చిన్నపాటి వర్షం వచ్చిన ఈ బయ్యారం గ్రామపంచాయతీ లో ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు. పినపాక మండలం ఈ బయ్యారం గ్రామపంచాయతీలో చిన్న వర్షానికే ప్రధాన రహదారిపై వరద నీరు చేరుతుంది. ఇప్పుడే ఇలా ఉంటే రేపు వర్షాకాలంలో పరిస్థితి మరింత దారుణంగా ఉండే పరిస్థితి ఏర్పడుతుంది .ఇరువైపులా డ్రైనేజీ ని ఆర్ అండ్ బి లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన వాటిని పూడ్చి వేయడంతో రోడ్లపైనే నీరు నిలుస్తుంది. గత జిల్లా కలెక్టర్ ప్రియాంక అలా పినపాక పర్యటనలో భాగంగా డ్రైనేజీలు శుభ్రం చేయాలని ఇప్పటికే ఆదేశాలు ఇచ్చినప్పటికీ పంచాయతీ అధికారులు పెడచెవిన పెట్టడంతో ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు. ఆదివారం సాయంత్రం కురిసిన వర్షానికి ప్రధాన రహదారిపై వరద నీరు చేరి వాహనదారులు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. దీనిపై పినపాక ఎంపీఓ ఎలా స్పందిస్తారో చూడాలి. సమస్య వస్తే వెంటనే స్పందించే ఎంపీ ఓ ఈ బయ్యారం గ్రామపంచాయతీ పరిధిలోగల డ్రైనేజీ పై ఎందుకు సీత కన్ను వేశారో తెలియడం లేదు. మండలంలో ఏ సమస్య వచ్చినా వెంటనే ఆ సమస్యను పరిష్కరించడంలో ఎంపీఓ ముందుంటారు. కానీ ఈ బయ్యారం గ్రామపంచాయతీ డ్రైనేజీ విషయంలో మాత్రం వెనకడుగు వేయడం వెనుక కారణం ఏమై ఉంటుందని ప్రజలు బహిరంగంగా మాట్లాడుకుంటున్నారు. రాజకీయ ఒత్తిళ్లు ఉంటున్నాయా లేక అధికారుల నుండి ఒత్తిళ్లు ఉంటున్నాయి అనేది ప్రశ్నార్థకంగా మారింది



జూన్ 2024 ప్రజా స్వేచ్ఛ PRAJA SWECHA

# యదేచ్ఛగా విద్యను వ్యాపారంగా మారుస్తున్న విద్యాసంస్థలు

**-తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు పోగుల సైదులు గౌడ్.**



ప్రజా స్వేచ్ఛ /మిర్యాలగూడ ప్రతినిధి

మిర్యాలగూడ పట్టణంలో బహిరంగంగానే విద్యను వ్యాపారంగా మారుస్తున్న యాజమాన్యాలు... చూస్తూ పట్టించుకోని అధికారులు దేనికి సంకేతాలు ఇస్తున్నారు ఆలోచించుకోవాలని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు పోగుల సైదులు గౌడ్ అన్నారు. మిర్యాలగూడ పరిసర ప్రాంతం పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతూ ఎంతో మందికి జీవనాధారంగా ఉన్న తరుణంలో వివిధ రాష్ట్రాల నుంచి అనేకమంది ప్రజలు వచ్చి ఉద్యోగాలు చేసుకుంటున్న వారి పిల్లల చదువులో నేషనల్ సిలబస్ కోసం చూస్తున్న సమయంలో కార్పొరేట్ విద్యాసంస్థలు నేషనల్ సిలబస్ పేరుతో విద్యాసంస్థలు స్థాపించి విద్యను వ్యాపారం కంటే ఘోరంగా ఫీజులు ,పాఠ్యపుస్తకాలు, స్కూల్ యూనిఫామ్, ఎక్స్ట్రా యాక్టివిటీస్ పేరుతో పేద,మధ్యతరగతి ప్రజల రక్తం పీలుస్తున్నాయని ఆరోపించారు ఇంత జరుగుతున్న సంబంధిత అధికారులు ఏమి పట్టనట్లు చోద్యం చూడడానికి ఏమీ ఆశించి స్వీకరించారో ఆత్మ విమర్శన చేసుకోవాలన్నారు ప్రైవేట్ విద్యాసంస్థలు అంటే వారి వ్యాపార సంస్థలుగా మారిన తీరు వారి సొంత సంస్థలు కాబట్టి అనుకుందాం మరి ప్రభుత్వ అధికారులు ప్రజల సొమ్ముతో జీతాలు తీసుకుంటూ ప్రైవేట్ వ్యక్తులకు మోకరిల్లడం ఎంత వరకూ సమంజసమో వారి మనస్సాక్షికి వదిలేస్తున్నామన్నారు అధికారులు వెంటనే స్పందించి విద్యాహక్కు చట్టం ప్రామాణికతను పాటించని విద్యాసంస్థలపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో జిల్లా అధికారులు మరియు రాష్ట్ర అధికారులకు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు.

# వ్యవస్థలను మార్చే శక్తి జర్నలిస్టులకే సాధ్యం






**-జర్నలిస్ట్ లకు అండగా ఐఎన్టియుసి ఫెడరేషన్**
**-జర్నలిస్ట్ ల పిల్లలకు ఉచిత విద్య, వైద్య సమస్యలపై ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తాం**
**-జర్నలిస్ట్ లపై అక్రమ కేసులు సిగ్గు చేటు**
**-ఐఎన్ టియుసి ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు**
**-డా. మురహరి బుద్దారం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్తిని సుమన్ గౌడ్**

ప్రజా స్వేచ్ఛ -కురవి

వ్యవస్థను మార్చే శక్తి కేవలం జర్నలిస్టల కలనికే సాధ్యమని ఐఎన్ టియుసి ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మురహరి బుద్దారం పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో జర్నలిస్ట్ ల సమస్యలు పరిష్కరించకపోగా అక్రమ కేసులు పెట్టిందని ఐఎన్ టియుసి ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్తిని సుమన్ గౌడ్ అన్నారు. కార్మికుల బాట కార్యక్రమంలో భాగంగా ఆదివారం కురవి మండల కేంద్రంలోని శ్రీ వీరభద్ర మినీ పంక్షన్ హాల్లో టియుడబ్ల్యూజె (ఐజేయు) మండల ప్రధాన కార్యదర్శి ప్రమోద్ నాయక్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో వారు ముఖ్య అతిధిలుగా పాల్గొన్నారు. ఐఎన్ టియుసి రాష్ట్ర అధ్యక్షులు డా. మురహరి బుద్దారం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్తిని సుమన్ గౌడ్ లకు టియుడబ్ల్యూజె (ఐజేయు) జిల్లా అధ్యక్షులు సి హెచ్ శ్రీనివాస్ లు ఘన స్వాగతం పలికారు. శాలవాలతో సన్మానం చేసి మెమరండం అందజేసి హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కురవి శ్రీ వీరభద్రస్వామి, భద్రకాళి అమ్మవారిని దర్శించుకొని వారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదుపరి సమావేశంలో వారు మాట్లాడుతూ జర్నలిస్ట్ రాసే ప్రతి అక్షరం లక్షల మంది మెదళ్ళను కదిలిస్తుందని, నిత్యం ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పనిచేసే జర్నలిస్ట్ లకు గత ప్రభుత్వం అన్యాయం చేసిందన్నారు. జర్నలిస్ట్ ల కుటుంబాలకు ఉచిత విద్య, వైద్యంతో పాటు ఇంటిస్థలం, గృహాలు కల్పించలేదని ఆరోపించారు. ఐఎన్ టి యుసి ఫెడరేషన్ జర్నలిస్ట్ కార్మికులకు అండగా ఉంటుందన్నారు. వర్కింగ్ జర్నలిస్ట్ ల పిల్లలకు ఉచిత విద్య అందించడం కోసం, అలాగే వైద్యం అందే విధంగా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని, ప్రతి జర్నలిస్ట్ లకు ప్రభుత్వం అందించే అక్రిడిటేషన్ అందేవిధంగా కృషి చేసి, స్థలంతో పాటు ఇందిరమ్మ గృహాలు మంజూరి కోసం తమ సయశక్తులా ఐఎన్ టియుసి ఫెడరేషన్ కృషి చేస్తుందన్నారు. అన్నిరంగాల్లోని కార్మికులు ఐఎన్ టి యు సి సంఘం బలోపేతం కోసం కృషి చేయాలన్నారు. అందుకు సంఘం అండగా ఉంటుందన్నారు. జర్నలిస్ట్ లపై అక్రమ కేసులు పెట్టి ఇబ్బందులకు గురిచేస్తే ఊరకునేదిలేదని కచ్చితంగా జర్నలిస్ట్ పక్షాన నిలబడుతుందని అన్నారు. సమస్యలు వస్తే సంఘం దృష్టికి తీసుకురావాలని కోరారు. ఐఎన్ టి యుసి నూతన కమిటీలు ఏర్పాటుకు రంగం సిద్ధం చేశామన్నారు. త్వరలో అన్ని జిల్లా, మండలాల్లో నూతన కమిటీలు నియమిస్తామని అందుకు కార్మికులు ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐఎన్ టియుసి ఫెడరేషన్ రాష్ట్ర మాజీ అధ్యక్షులు సాయిబాబా, రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీనివాస్, లాయర్ భాస్కర్, టియుడబ్ల్యూజె (ఐజేయు) దాడుల నియంత్రణ కమిటీ జిల్లా కో కన్వీనర్ బేతమల్ల సహాదేవ్, సీరోలు ప్రధాన కార్యదర్శి మడ్డి వీరన్న గౌడ్, కురవి ఉపాధ్యక్షులు గండమాల రోషయ్య, ఆమెడ నాగరాజు, నాయకులు కొప్పుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం అభివృద్ధికి ప్రభుత్వంతో కలిసి కృషి

**- కిసాన్ పరివార్ అధినేత ననావత్ భూపాల్ నాయక్**



ప్రజా స్వేచ్ఛ -హైదరాబాద్

మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసే లక్ష్య సాధనకు ప్రభుత్వం సహాయ, సహకారం అవసరం ఉందని ప్రముఖ పారిశ్రామిక, వ్యాపార, రాజకీయవేత్త, కిసాన్ పరివార్ అధినేత ననావత్ భూపాల్ నాయక్ అన్నారు. హైదరాబాద్ లోని సచివాలయంలో ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డా. రామ చంద్రు నాయక్ తో కలిసి తెలంగాణ రాష్ట్ర మంత్రి ధనసరి సీతక్క, రాష్ట్ర పంచాయతీ రాజ్ కమిషనర్ అనిత రామ చంద్రన్ తో సంప్రదింపులు జరిపారు. మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం నుండి ఉత్పత్తి అయ్యే ముడి సరుకు ఆదారితంగా పరిశ్రమలు, ప్రాసెసింగ్ యూనిట్లు, ఐటీ, విదేశీ ఎగుమతులు చేపట్టి మహబూబాబాద్ పార్లమెంట్ పరిధిలోని ఎందరో యువకులు, విద్యావంతులు అయిన నిరుద్యోగులకు వేల మందికి ఉపాధి అవకాశం ఇచ్చే ప్రణాళికను సీతక్కకు అందించారు. డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డా. రామచంద్రు నాయక్ సహకారంతో తొలి విడతగా డోర్నకల్ నియోజకవర్గాన్ని మోడల్ గా తీర్చి దిద్దే ప్రయత్నం చేస్తున్నట్లు భూపాల్ నాయక్ చెప్పారు. 2024 నుండి ఈ దిశగా ప్రయత్నం మొదలు పెట్టి 2025 నుండి ప్రతి అసెంబ్లీ నియోజకవర్గాల్లో విస్తరించేందుకు కృషి చేస్తున్నట్లు ఆయన వివరించారు. కాంగ్రెస్ పార్టీ నుండి తన రాజకీయ భవిష్యత్ కోసం ఎమ్మెల్యేగా, ఎంపీగా ప్రయత్నం చేసిన ఆయన భవిష్యత్ భరోసా పేరుతో ప్రజల ముందు ఉంచిన వాగ్దానాన్ని నెరవేర్చే పనిలో ఉన్నారు. రాజకీయ, వర్గ విభేదాలకు తావు లేకుండా మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు మాజీ కేంద్ర మంత్రి బలరాం నాయక్, డోర్నకల్ ఎమ్మెల్యే డా. రామ చంద్రు నాయక్ లతో మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలోని మిగత అందరు ఎమ్మెల్యేల సహాయ, సహకారంతో పెద్ద ఎత్తున ప్రణాళికలు వేస్తున్నట్లు భూపాల్ నాయక్ తెలిపారు. ఇప్పటికే వివిధ వ్యాపార, వాణిజ్య, విదేశీ ఎగుమతి రంగాల్లో ఉన్న తనకు ఇది పెద్ద కష్టం కాదని, తెలంగాణ రాష్ట్రంలో మహబూబాబాద్ పార్లమెంట్ ను రోల్ మోడల్ గా చేసేందుకు తను సిద్ధంగా ఉన్నానని, ప్రభుత్వం తన లక్ష్యానికి సహాయ, సహకారం అందిస్తే ఆయా పనులు 5 సంవత్సరాల్లో పూర్తి చేస్తానని ఆయన మంత్రి సీత్సక్కకు వివరించారు పార్లమెంట్ పరిధిలో తన ప్రాజెక్ట్ పనులు, నివేదికలు, ప్రాతిపదిక స్థలాలు, పరిశ్రమల గుర్తింపు పనుల కోసం సిబ్బంది పనులు చేస్తున్నారని భూపాల్ నాయక్ వివరించారు. ఏది ఏమైనా మహబూబాబాద్ పార్లమెంట్ కు ఈ భూపాల్ నాయక్ రాజకీయాలకు అతీతంగా చేస్తున్న కృషిని ప్రజలు స్వాగతిస్తున్నారు.

## టీజేయూ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షుడి తల్లి దశదినకర్మకు హాజరై నివాళులు అర్పించిన టీజేయూ రాష్ట్ర అధ్యక్షుడు కప్పర ప్రసాద్ రావు



ప్రజా స్వేచ్ఛ - ఆలేరు ఆర్సీ :

తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ సిద్ధిపేట జిల్లా ఉపాధ్యక్షులు తిప్పారం కనకయ్య మాతృమూర్తి దశదినకర్మలో పాల్గొని నివాళులర్పించిన తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కప్పర ప్రసాద్ రావు. వారితోపాటు ప్రధాన కార్యదర్శి బింగి స్వామి, సిద్దిపేట జిల్లా అధ్యక్షులు ఎల్లయ్య, యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు ఎండీ షానూర్ బాబా, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్, మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు జి సతీష్, ఆలేరు మండల అధ్యక్షులు చింతకింది వెంకటేశ్వర్లు,ప్రధాన కార్యదర్శి గంగాధారి, రాజాపేట కోశాధికారి కనుకుంట్ల శేఖర్, జర్నలిస్టులు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నూతన కలెక్టర్ గా పదవీ బాధ్యతలు స్వీకరించిన జితేష్ వి. పాటిల్ ఐఏఎస్.



ప్రజా స్వేచ్ఛ /భద్రాద్రి ప్రతినిధి /

ఆదివారం జిల్లా కలెక్టర్ గా ఉదయం 10 :15 నిమిషాలకు ,,,,ఐ డి ఓ సి లో తన ఛాంబర్ లో తొలి సంతకం చేసి నూతన కలెక్టర్ గా పదవీ బాధ్యతలను జితేష్ వి. పాటిల్ స్వీకరించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన మరియు అన్ని శాఖల జిల్లా అధికారులు పుష్పగుచ్ఛం అందించి కలెక్టర్ కు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా అధికారులతో పరిచయ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కలెక్టర్ గా పని చేసే అవకాశం రావడం చాలా సంతోషంగా ఉందని చెప్పారు. ప్రభుత్వ ప్రాధాన్యతలు, లక్ష్యాల మేరకు అందరినీ సమన్వయం చేస్తూ ప్రజలకు సేవలు అందిస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వేం నరేందర్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన రాజనాల....



ప్రజా స్వేచ్ఛ / వరంగల్ జిల్లా ప్రతినిధి:

గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ పార్టీ మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి ప్రభుత్వ ముఖ్య సలహాదారు వేం నరేందర్ రెడ్డి ని ఆదివారం రోజున మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. భవిష్యత్తు కార్యచరణ గురించి వారితో చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాజనాల శ్రీహరి తో పాటు కూరతోట సదానందం , తణుకునూరి వీరన్న, ప్రవీణ్ మరియు తదితర కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## బార్ అసోసియేషన్ , AILU అద్వర్యంలో న్యాయవాధ శిక్షనా శిబిరం విజయవంతం




ప్రజా స్వేచ్ఛ -రంగారెడ్డి

రంగారెడ్డి జిల్లా బార్ అసోసియెషన్ మరియు AILU అద్వర్యంలో రెండు రోజుల న్యాయవాధ సిక్షనా శిబిరం విజయవంతంగా నిర్వహించారు. కార్యక్రమం చివరి రోజున బార్ కౌన్సిల్ సభ్యులు కొల్లిసత్యనారాయణ గారు రంగారెడ్డి జిల్లా బార్ అసోసియెషన్ కార్యదర్శి గులగారి కృష్ణ గారిని శాలువాతో సత్కరించి ధణ్యవాదాలు తెలియజేసారు. కార్యక్రమంలో బొమ్మరాజు రాధాకృష్ణా, కేరిత్ , అశోక అండెకర్, మినాక్షి, శివకుమార్, ప్రభాకర్ గౌడ్, పైల్ల అరవింద రెడ్డి మొదలగు న్యాయవాదులు పాల్గొన్నారు. గులగారి కృష్ణ మాట్లాడుతు న్యాయవాధుల అభ్యున్నతికి ఎల్లప్పుడు సహకరిస్తామని తెలియ జేసారు.

# మరిపెడ బంగ్లాలో నకిలీ వైద్యుల పై రాష్ట్ర వైద్య మండలి తనిఖీలు

**-మరిపెడ లో అడుగడున శంకర్ దాదా లే**
**-పెట్రేగిపోతున్న నకిలీ వైద్య వ్యవస్థ**
**-చదివింది ల్యాబ్ టెక్నీషియన్ చదువు , ఎంబిబిఎస్ డాక్టర్లను మించి బోర్డు లు,ఫోటోలు పెట్టి వచ్చిరాని వైద్యం**
**-అడుగడుగునా క్లినికల్ ఎష్టబ్లిష్మెంట్ చట్టానికి తూట్లు, నిబంధన అతిక్రమణ**

మరిపెడ -ప్రజా స్వేచ్ఛ న్యూస్

జాతీయ వైద్య మండలి, రాష్ట్ర వైద్యమండలి ఆదేశాల మేరకు వైద్య టాస్క్ ఫోర్స్ టీం సభ్యులు డా.వేములపల్లి నరేష్ కుమార్ మరియు ఆంటీ క్వాకరి బృందండా .కొలిపాక వెంకటస్వామి, డా.సెంకేశి శిరీష్ బృందం మరిపెడ బంగ్లా లోని పలు ప్రథమ చికిత్స కేంద్రాలను తనిఖీ చేయడం జరిగింది . తెలంగాణ రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ సభ్యులు, పబ్లిక్ రిలేషన్ కమిటీ చైర్మన్ డా.నరేష్ కుమార్ మాట్లాడుతూ ప్రజారోగ్య పరిరక్షణ కోసం , నకిలీ వైద్య వ్యవస్థ వైద్య పరంగా ఎటువంటి విద్యార్హత లేకుండా పేద ప్రజల అవసరాలను అవకాశంగా తీసుకొని నిలువు దోపిడీ చేస్తు, వచ్చి రాని వైద్యం చేస్తున్న నకిలీ వైద్యుల పై చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటాం అని తెలియ చేశారు నకిలీ వైద్యుడు కంపాటి రవి బాబు ఎటూవంటి విద్యార్హత లేకుండా ఎంబీబీఎస్ వైద్యుని స్థాయిలో రవి క్లినిక్ ఏర్పాటు చేసి ప్రజలకు చికిత్స చేస్తూ మోసం చేస్తున్నట్టు గుర్తించారు అలాగే డయాగ్నోస్టిక్ సెంటర్ మందుల షాప్ నిర్వహిస్తూ ప్రజలను మోసగిద్దున్నట్లు వైద్య అధికారులు కండ్లు గప్పి హాస్పిటల్ నడుపుతున్నట్లు గుర్తించారు. అలాగే నిబంధనలకు విరుద్ధంగా క్లినిక్ లు ఏర్పాటు చేసి బెడ్స్ వేసి ఇష్టరీతినా హై డోస్ ఆంటిబయోటిక్స్, స్టెరోయిడ్స్ ఇస్తున్నా రామారావుక్లినిక్ నకిలీ వైద్యుడు ఇస్లావత్ రామారావు , బి వి నాయక్ ఫస్ట్ ఎయిడ్ సెంటర్ బి వి నాయక్ లు డి ఎం ఎల్ టి ల్యాబ్ టెక్నీషియన్ చదివి ఎంబీబీఎస్ డాక్టర్ల స్థాయిలో బోర్డ్స్, ఫోటో లు పెట్టి ఇష్టరీతినా వైద్యం చేస్తున్నట్లు గుర్తించారు. శ్రీనివాస ప్రథమ చికిత్స కేంద్రం నకిలీ వైద్యుడు ఐ వీరన్న నాయక్ కూడ ఫస్ట్ ఎయిడ్ సెంటర్ ముసుగులో అధిక మొత్తం లో నొప్పి నివారణ ఇంజెక్షన్స్,. స్టేరాయిడ్ ఇంజెక్షన్స్ ఇస్తున్నట్టు గుర్తించారు . వీరిపైన ఎన్ఎంసి చట్టం 34,54 ప్రకారం కేసులు నమోదు చేసి చర్యలు తీస్కోనున్నట్లు వైద్య మండలి అధికారులు తెలియ చేసారు అధికారులు వస్తున్నట్టు తెలుసుకున్న నకిలీ వైద్యులు శంకర్, రాజు , వెంకన్న లు వారి కేంద్రాలు మూసి పారిపోయారు . ఈ ముగ్గురు పైన రాష్ట్ర కౌన్సిల్ లో ఫిర్యాదులు ఉన్నాయని వీరు ప్రథమ చికిత్స కేంద్రాల ముసుగులో చట్ట వ్యతిరేకంగా ఆపరేషన్ లు చేయడం, రహస్య గర్భ విచ్చిత్తి ఆపరేషన్స్ , మోకాళ్ళ నొప్పులకు అధిక మొతదులో స్టేరాయిడ్ ఇంజెక్షన్స్ ఇస్తున్నారని , వీరిపై నిఘా వ్యవస్థ ఏర్పాటు చేశామని మరోసారి జిల్లా అధికారుల సహకారంతో వీరి కేంద్రాలలో పై కూడా తనిఖీ నిర్వహిస్తామని తెలియచేసారు. హెచ్ ఆర్ డి ఏ (హెల్త్ కేర్ రిఫార్మ్స్ డాక్టర్స్ అసోసియేషన్ వరంగల్ ) ప్రెసిడెంట్ డా.కొలిపాక వెంకటస్వామి మాట్లాడుతూ వైద్య పట్టా లేకుండా వైద్యం ఎవరు చేయరాదని, పారామెడికల్ కోర్సు చేసినవారు ప్రాథమిక చికిత్స మాత్రమే చేసి వైద్యం కోసం ప్రభుత్వ ఆసుపత్రులకు పంపించాలని పేరుకు ముందు డాక్టర్ అని పెట్టుకోరాదు, ఇంజెక్షన్లు ఇవ్వడం, సెలైన్ లు పెట్టడం చేయరాదు, ప్రిస్క్రిప్షన్ రాయకూడదు. క్వాలిఫైడ్ డాక్టర్ వ్రాసిన ప్రిస్క్రిప్షన్ ఉంటేనే మందులు ఇవ్వాలి అని మందుల దుకాణం యజమానులకు సూచించారు

## ఘనంగా యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జన్మదిన వేడుకలు

**-జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన భువనగిరి ఎమ్మెల్యే కుంభం.**



ప్రజా స్వేచ్ఛ ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం

యూత్ కాంగ్రెస్ భువనగిరి పార్లమెంట్ ఇంచార్జి,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెలిమినేటి సురేష్ జన్మదిన వేడుకలు ఆదివారం వలిగొండ మండల కేంద్రంలోఘనంగా,నిర్వహించారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధ్యక్షులు బత్తిని వరుణ్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి,పలువురు నాయకులు,కార్యకర్తలు వెలిమినేటి సురేష్ కి జన్మదిన శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ జన్మదిన వేడుకల కార్యక్రమంలోవలిగొండ కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు గరిసేరవి,కాంగ్రెస్ సీనియర్ నాయకులు కాసులవెంకన్న,అసెంబ్లీ కార్యదర్శి చిన్నపాక నరేందర్,యూత్ కాంగ్రెస్ నాయకులు మైసోళ్ల ప్రవీణ్,గోదా రంజిత్,బాలనర్సింహా, మధు,మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా సువర్చల సమేత హనుమాన్ కళ్యాణం

**-పాత పాల్వంచ భక్తా ఆంజనేయ స్వామి దేవాలయం**
**-పూజల్లో పాల్గొన్న డి సి ఎం ఏస్ చైర్మన్ కొత్వాల**



ప్రజా స్వేచ్ఛ /ఖమ్మం జిల్లా బ్యూరో

పాత పాల్వంచలోని భక్తా ఆంజనేయ స్వామి దేవాలయంలో జ్యేష్ఠ శుద్ధ దశమి సందర్భంగా ఆదివారం సువర్చల ఆంజనేయస్వామి కళ్యాణం అత్యంత వైభవంగా జరిపించారు. పూజారులు భాను, రంగాచారి ల ఆధ్వర్యంలో దేవాలయంలో ప్రత్యేక పూజలు జరిపారు. ఈ పూజల్లో డి సి ఎం ఏస్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కొత్వాల శ్రీనివాసరావు పాల్గొన్నారు.సుమారు 500 మందికి అన్నదానం కార్యక్రమం ప్రారంభించారు కొత్వాల.ఈ సందర్భంగా షణ్ముఖ కిరాణ మిర్చంట్స్ యజమాని కూర రాజశేఖర్ కుమారుడు షణ్ముఖ దంపతుల ఆధ్వర్యంలో సుమారు 500 మందికి అన్నదానం చేశారు.ఈ కల్యాణాన్ని శ్రీ రామదండు హనుమాన్ సేవాసమితి ఆధ్వర్యంలో నిర్వహించగా, మాజీ జెడ్ పి టి సి సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, నాయకులు వై.వెంకటేశ్వర్లు, పైడిపల్లి మహేష్, గందు భారత్, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సమస్యలపై ప్రజావాణి కార్యక్రమం



నర్సింహుల పేట -ప్రజా స్వేచ్ఛ

తెలంగాణ ఎన్పిడిసిఎల్ , సిఎండి ఆదేశాల మేరకు ప్రతి సోమవారం నిర్వహించుచున్నారు. స్థానిక విద్యుత్ ఏడి శ్రీ జి మధుసూదన్ తెలిపారు. ప్రతి సోమవారం ఉదయం 10:00 నుంచి మధ్యాహ్నం 1:00 గంట వరకు నర్సింహుల పేట విద్యుత్ సెక్షన్ కార్యాలయం (కొమ్ముల వంచ) సబ్ స్టేషన్ లో మండల కేంద్రంలో ఉన్న విద్యుత్ వినియోగదారులు తమ సమస్యలను విద్యుత్ ప్రజావాణిలో తెలియజేసి పరిష్కరించుకోవాలని అయిన సూచించారు .

## డ్రగ్స్ గంజాయి మాదకద్రవ్యాల వాడకంపై అవగాహన కార్యక్రమం

**-స్థానిక ఎస్సై మహేందర్ లాల్ ఆధ్వర్యంలో.**



ప్రజా స్వేచ్ఛ ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం

తెలంగాణ ప్రభుత్వం గంజాయి పైన ఉక్కు పాదం మోపుతున్న నేపథ్యంలో రాచకొండ కమిషనర్ డాక్టర్ తరుణ్ జోషి, భువనగిరి డిసిపి వారి సూచనలు మేరకు వలిగొండ మండలంలో వివిధ గ్రామాలలో డ్రగ్స్ పైన అవగాహన కల్పిస్తూ సూచనలు ఇస్తూముందుకెళు న్నాంయాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ సబ్ ఇన్స్పెక్టర్,మహేందర్,వలిగొండ పోలీస్ స్టేషన్ పరిధిలోని వెలువర్తి గ్రామంలో ప్రజలకు మరియు యువతకు గంజాయి పై అవగాహన కల్పిస్తున్న స్థానిక ఎస్సై మహేందర్ యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వెల్వర్తి గ్రామంలోని యువత యువకులకు గ్రామ ప్రజలకు నార్కోటిక్ డ్రగ్స్ చెడు వ్యసనాల పట్ల దాని పై మాదకద్రవ్యాల దుర్వినియోగం దాని అక్రమ రవాణా యొక్క పరిణామాలను గురించి ఆదివారం సాయంత్రం వెల్వర్తి గ్రామంలో అవగాహన సదస్సు లో పాల్గొన్న స్థానిక ఎస్సై మహేందర్ లాల్ ఈ సందర్భంగా మాట్లాడుతూ గంజాయి ఇన్ని రకాలుగా యువత వాడుకుంటున్నారు దానిపైన అవగాహన కల్పిస్తూ వాటి విశేషాలను వారికి వివరిస్తూ ఏ రకంగా దూరం పెట్టుకోవాలి, అధికారుల సూచనలు అందరికీ స్థానికంగా ప్రతి గ్రామంలో వివరాలను వెల్లడిస్తూ వారికి మేమున్నామని మనోధైర్యాన్ని కల్పిస్తూ ముందుకువెళ్తున్నామని తెలిపిన స్థానిక ఎస్సై మహేందర్, లాల్,విద్యార్థి ,యువత, యువకులుతల్లిదండ్రులను మీ పిల్లలని మీరే కాపాడుకోవాలని సూచనచేసినారు.అలాగే వలిగొండ నుండి వెలువర్తి గ్రామముకు గంజాయి గానీ ఇంకా వేరే పదార్థాలు గానీ వెల్వర్తికి అక్రమంగా సరఫరా చేస్తున్నారా అన్న కోణంలో కూడా పూర్తిగా వివరించారు అలా సరఫరా కాకుండా అరికట్టాలని సూచన కూడా చేశారు.ఎవరి పైన అనుమానం కలిగినచో స్థానిక పోలీస్ స్టేషన్ కు కానీ డయల్ 100 గాని ఫోన్,చేసివివరాలువెల్లడించాలనివివరాల్లో వెల్లడించిన వారి పేర్లు కానీ స్థానికత కానీ ఎవరికి కూడా వివరాలువెల్లడించకుండా పొందుపరుస్తామని తెలిపిన స్థానిక ఎస్సై మహేందర్ లాల్ తెలిపారు.

## అడవిలో వన దేవతలకు పూజలు నిర్వహించిన నేతకాని కులస్థులు.

ప్రజా స్వేచ్ఛ ,వెంకటాపురం :-

వెంకటాపురం మండల పరిధిలోని వాడగుడెం గ్రామంలో తొలకరి వర్షాలు మొదలవ్వడం తో వర్షాలు బాగా కురవాలని, పంటలు బాగా పండాలని, పిల్ల పెద్దలతో ఊరు వాడ సుఖశాంతులతో , సిరి సంపదలతో సుఖంగా ఉండాలని కోరుతూ, చెట్ల తీర్థం పేరుతో తెలంగాణ నేతకాని సంక్షేమ సంఘం పిలుపుతో నేతకాని కులస్థులు వనదేవతులకు పసుపు కుంకుమలతో పూజలు నిర్వహించారు. వనదేవతలకు మొక్కులు చెల్లించి అనంతరం అడవిలోనే వంట వండుకుని తినడం జరిగింది. ఊరు ఊరంతా గ్రామస్తులందరూ, పిల్లల పెద్దలలో కలసి ఆట పాటలతో సరదాగా ఒక పూట అడవిలోనే గడిపారు.



ఈ కార్యక్రమంలో గ్రామస్తులు జాడి పెదసమ్మయ్య, దేవమ్మ, జిమిడి సమ్మ, జిమిడి, రామారావు ,దుర్గయ్య, కనకమ్మ, జాడి దేవయ్య, రమాదేవి, జాడి ఈశ్వర్ నేతకాని,జాడి సతీష్, అరుణ్, ప్రతాప్, స్వాతి, జయ, చంటి, సునారికాని రవి, ప్రియాంక, తదితర గ్రామస్తులు, పిల్లలు పెద్దలు అందరూ పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ముస్లిం సమాజానికి బక్రీద్ పండుగ శుభాకాంక్షలు. టీ ఎస్ ఎస్ ఏ రాష్ట్ర కమిటీ.

**-తెలంగాణ సోషలిస్ట్ స్టూడెంట్ అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దమళ్ళ సత్యం.**

ప్రజా స్వేచ్ఛ /హైదరాబాద్ సిటీ /

బక్రీద్ పండుగను రాష్ట్ర ప్రజలంతా సోదరభావంతో జరుపుకోవాలని దమళ్ళ సత్యం తెలిపారు.బక్రీద్ సందర్భంగా ముస్లిం సమాజానికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియచేస్తూ త్యాగానికి ప్రతీకగా జరుపుకునే పవిత్ర పండుగ బక్రీద్ అని,భక్తి, త్యాగ గుణాలను ఈ పండుగ చాటి చెప్తుందని సత్యం పేర్కొన్నారు.దైవంపై విశ్వాసాన్ని



కలిగి, సన్మార్గంలో సాగించాలని బక్రీద్ సందర్భంగా తెలంగాణలోని ముస్లిం సమాజానికి, తెలంగాణ ముస్లిం సోదర సోదరీమణులకు దమళ్ళ సత్యం హృదయపూర్వక శుభాకాంక్షలు చెప్పారు.

# ఆర్థిక సహాయం అందించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వాంకుడోత్ కొమ్మలు

**గూడూరు ప్రజా స్వేచ్ఛ ప్రతినిది**

గూడూరు మండలం మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ మురళి నాయక్ గారు జిల్లా అధ్యక్షులు జెనారెడ్డి భరత్ చందర్ రెడ్డి ఆదేశాల మేరకు ఇటీవలే మరణించిన పలు కుటుంబాలు శివరాత్రి సాయిలు సార్ గారు మరియు కుంచపు ఎల్లయ్య చనిపోగా వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించి వారి మనో ధైర్యాన్ని కల్పించి ఒక్క కుటుంబానికి 50 కిలోల చొప్పున 1 కింట బియ్యం అందజేసిన మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి వాంకుడోత్ కొమ్మాలుఈ కార్యక్రమం లో పాల్గొన్న గూడూరు మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్ రెడ్డి మహబూబాబాద్ జిల్లా యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ చంటి స్వామి బ్లాక్ అధికార ప్రతినిధి శివరాత్రి సంపత్ ,గూడూరు టౌన్ ప్రెసిడెంట్ రాసమల్ల యాకయ్య. కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు ఎడ్ల అశోక్ రెడ్డి గూడూరు మండల



కార్యదర్శి సుర గంగయ్య టౌన్ కార్యదర్శి సూర శ్రీనివాస్ డా,, ఓర్సు రాజేందర్ నాగెల్లి వీరస్వామి గూడూరు పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వల్లపు నాగరాజు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మండల రామచంద్ర ఎస్.కె హుస్సేన్ సూర మల్లయ్య ఓర్సు సూరయ్య శివరాత్రి శ్రీనివాస్ ఓర్సు స్వామి దుబాయ్ శ్రీను. యూత్ నాయకులు బెజ్జం మధుకర్ దోమ శీను.తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా శ్రీ సీతారాముల వారి కళ్యాణం...



**వలిగొండ ప్రజా స్వేచ్ఛ ప్రతినిధి యాదాద్రి వలిగొండ**

మండల పరిధిలోని చిత్తాపురం గ్రామంలో శ్రీ సీతారామచంద్రస్వామి వారి 16వ వార్షికోత్సవం అంగరంగ వైభవంగా శ్రీ సీతారాముల వారి కళ్యాణం నిర్వహించారు.ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శ్రీ సీతారాముల కళ్యాణం ఆటహాసంగా కన్నుల పండుగ అర్చకులు డింగరి పని కుమార్ ఆచార్యుల ఆధ్వర్యంలో జరిగింది.భక్త సీతారామదాసు చేయించిన ఆభరణాలను అలంకరించుకుని రామయ్య పెండ్లికొడుకుగా సీతమ్మ పెళ్లి కుమార్తెగా దర్శనం ఇచ్చారు. సరిగ్గా 12 గంటలకు జిలకర బెల్లం పెట్టారు అనంతరం మాంగల్య దారుణ జరిగింది. స్వామివారి కళ్యాణణానికి వివిధ గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కందాటి సోమిరెడ్డి, మాజీ చైర్మన్ ఏనుగుల మల్లారెడ్డి, దేవాలయ స్థల దాతలు ఐతరాజు సత్యనారాయణ రావు,రవీందర్రావు, పటాన్చెరువు తాసిల్దార్ రంగారావు,రాజారంగ రావు,గుమ్మగొని బాలరాజు,గంగుల శ్రీనివాస్ రెడ్డి,భూపతి రాములు,కొంతం లక్ష్మయ్య, చెనిగల వెంకటయ్య,గుంటోజుబ్రహ్మాచారి,ఎల్లయ్య, సతీష్ , చీర్క ప్రతాప్ రెడ్డి శ్రీనివాస్ గౌడ్,శేష చార్యులు, గ్రామ ప్రజలు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మియాపూర్ లక్ష్మీ నగర్ కాలనీ సమస్యలు అడిగి తెలుసుకున్న కంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్

**శేరిలింగంపల్లి ప్రజా స్వేచ్ఛ ప్రతినిది**

ఈరోజు మియాపూర్ డివిజన్ లక్ష్మీ నగర్ కాలనీలో నూతనంగా ఎన్నుకోబడ్డ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులను శాలువాతో సన్మానించి ,సభ్యుల వివరాల శిలాఫలకాన్ని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్ ప్రారంభించారు. అనంతరం కాలనీలో పాదయాత్ర నిర్వహించి సమస్యలు వేసుకున్న తర్వాత వారు మాట్లాడుతూ కాలనీ సమస్యలపై ప్రభుత్వాల,అధికారుల దృష్టికి తీసుకుపోవడానికి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఎంతగానో ఉపయోగపడుతుందని , తద్వారా అనేక



సమస్యలను పరిష్కరించుకోవచ్చని తెలియజేస్తూ నూతనంగా ఎన్నుకోబడిన సభ్యులకు శుభాకాంక్షలు తెలుపుతూ లక్ష్మీ నగర్ లో నెలకొన్నటువంటి కొన్ని సమస్యలను తమ దృష్టికి తీసుకురావడం జరిగిందని వాటిని వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి మార్గం చూపుతానని తెలిపారు. కాలనీ అధ్యక్షులుగా నరసింహారాజు ,ఉపాధ్యక్షులుగా సత్యనారాయణ , జనరల్ సెక్రటరీ సత్యనారాయణ, జాయింట్ సెక్రెటరీ గోపాల్ ,ట్రెజరర్ శ్రీనివాసరెడ్డి ,అడ్వైజర్లుగా పట్నాయక్, శ్రీనివాస్, మల్లేశ్వరరావు ,సత్యనారాయణ ఎన్నుకోబడ్డార కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు ఆకుల లక్ష్మణ్ ముదిరాజ్ ,పవన్ యాదవ్, ప్రభాకర్, మంజుల, నాగులు ,సురేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్ తో ఆపరేటర్ మృతి.



**నేరేడుచర్ల ప్రజా స్వేచ్ఛ ప్రతినిది**



నేరేడుచర్ల మండల కేంద్రంలోని కల్లూరు గ్రామంలో విషాదం చోటు చేసుకుంది. ఎస్సై ఎ. రవీంద్ర నాయక్ తెలిపిన వివరాల ప్రకారం గరిడేపల్లి మండలం తాళ్ల మల్కాపురం గ్రామానికి చెందిన మాండవ నాగేశ్వరరావు (40) గడ్డిపల్లి సబ్ స్టేషన్ లో విద్యుత్ ఆపరేటర్ గా విధులు నిర్వహిస్తూ నేరేడుచర్లలో నివాసం ఉంటున్నారు. ఆదివారం నాగేశ్వరరావు మరొక ముగ్గురితో కలిసి కల్లూరు గ్రామ శివారులో గల పాత విద్యుత్తు లైనుకు ఉన్న వైర్లను ఉదయం సుమారు 7 - 00 గంటల సమయంలో విద్యుత్ వైర్లను సరి చేస్తున్న క్రమంలో అట్టి వైర్ల పై నుండి వెళుతున్న 11 కె.వి వైర్లకు ప్రమాదవశాత్తు వైర్లు తగిలి అతను విద్యుత్ షాక్ తో అక్కడికక్కడే మరణించడం జరిగింది. అతని భార్య మాండవ సుశీల దరఖాస్తు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టనైనదని నేరేడుచర్ల స్థానిక ఎస్సై ఎ. రవీంద్ర నాయక్ తెలిపారు.

# సీఎం రిలీఫ్ పండు పేదలకు వరం

**ఎల్బీనగర్ ప్రజా స్వేచ్ఛ ప్రతినిది**

సీ.ఎం.రిలీఫ్ ఫండ్ తో ఎంతో మంది పేదలకు లబ్ది.సుదీర్ రెడ్డి . బాధిత అన్న లింగం కి 1,00,000 రూపాయల ఎల్.ఓ.సీ.అందజేస్తున్న ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుదీర్ రెడ్డి . హస్తినపురం డివిజన్ పరిధిలోని నందనవనం నందు నివాసం ఉంటున్న రమణి మోకాళ్ళ నొప్పుల సమస్యలతో బాధపడుతున్న నేపథ్యంలో అయితే వారి యొక్క ఆర్థికస్థితులు బాగలేక వారు వారి యొక్క కుటుంబసభ్యులు ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుదీర్ రెడ్డి ని సంప్రదించారు.వెంటనే స్పందించిన సుదీర్ రెడ్డి అట్టి ఆపరేషన్ కు కావలసిన డబ్బుల వివరాలను ముఖ్యమంత్రి సహాయనిదికి దరఖాస్తు చేయడం జరిగింది.దానికి గాను వారికి 1,00,000(ఒక లక్ష రూపాయలు) ఎల్.ఓ.సీ.చెక్కు మంజూరు కావడం జరిగింది.ఈ సందర్భంగా సుదీర్



రెడ్డి మాట్లాడుతూ.పేదల ఆరోగ్య పరిరక్షణకు సీ.యం.సహాయనిధి దోహదపడుతుంది అని అన్నారు.ఈ పథకం పేదలకు ఓ వరం లాంటిది అని అన్నారు.పేద ప్రజలకు నాణ్యమైన అధునాతన వైద్య సేవలను పొందేందుకు సీ.ఎం.సహాయనిది అండగా ఉంటుంది అని అన్నారు.ఇట్టి కార్యక్రమంలో కర్మన్ ఘాట్ హనుమాన్ దేవాలయం ధర్మకర్త ఛాతిరి మధు సాగర్,రాకేష్ ఠాగూర్ . తదితరులు పాల్గొన్నారు.

# మల్లానాయక్ కుటుంబానికి మాజీ సర్పంచ్ ఆర్థిక సాయం

### -చకృతండా మాజీ సర్పంచ్ మంగ బాలాజీ నాయక్

**గూడూరు ప్రజా స్వేచ్ఛ ప్రతినిది**



గూడూరు మండలంలోని చకృతండా గ్రామానికి చెందిన అజ్మీర మల్లానాయక్ రెండ్రోజుల క్రితం మృతిచెందగా ఆయన కుటుంబాన్ని చకృతండా మాజీ సర్పంచ్ బానోతు మంగా బాలాజీనాయక్ ఆదివారం పరామర్శించారు. ఈ సందర్భంగా మల్లన్న కుటుంబానికి రూ.10 వేలు ఆర్థిక సాయం.. అరక్వింటా బియ్యాన్ని అందించారు. ఈ సందర్భంగా బాలాజీనాయక్ మాట్లాడుతూ.. అందరితో కలుపుగోలుగా ఉండే మల్లన్న మృతిచెందడం కుటుంబానికి తీరని లోటని అన్నారు. తన కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని హామీ ఇచ్చారు. కాగా మల్లన్నకు ఇద్దరు ఆడపిల్లలు, ఒక కుమారుడు ఉండగా.. కుమారుడు సాయికుమార్ చదువుకు అవసరమయ్యే స్కూల్ ఫీజును రెండు సంవత్సరాలకు వరకు తానే భరిస్తానని బాలాజీనాయక్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ బానోతు లింబానాయక్, మాజీ వార్డు సభ్యుడు నరేశ్, బీఆర్ఎస్ నాయకులు బానోతు భగ్నా, బానోతు శ్రీనివాస్, లకావతు శ్రీహరి, లకావతు సేవ, చంద్రు, గ్రామస్తులు సురేశ్, బాలకిషన్, ఉమ, ధర్మ, బాసు, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ హెచ్ ఎం ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలి

**-రెగ్యులర్ చేసే అంతవరకు సుప్రీంకోర్టు గైడెన్స్ ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి**

**-కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా**

**వరంగల్ ప్రజా స్వేచ్ఛ ప్రతినిది**

స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి కి ఉద్యోగుల సమస్యలపై వినతిపత్రం ఇచ్చిన జాతీయ ఆరోగ్య మిషన్ కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులు. మమ్మల్ని వెంటనే రెగ్యులరైజ్ చేయాలని, 510 జీవోలు నష్టపోయిన 4000 కుటుంబాలకు న్యాయం చేయాలని వినతిపత్రం సమర్పించడం జరిగింది. ఎన్ హెచ్ ఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా గత ప్రభుత్వం 4000 కుటుంబాలకు అన్యాయం చేసిందని 4000



కుటుంబాలకు వెంటనే వేతనాలు పెంచి అందరికీ న్యాయం చేయాలని అన్నారు. నాలుగు వేల కుటుంబాలకు వెలుగులు నింపాలని జాతీయ ఆరోగ్య మిషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా కడియం శ్రీహరి నీ విజ్ఞప్తి చేశారు. స్టేషన్ ఘనాపూర్ నియోజకవర్గ స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఇట్టి విషయమై మాట్లాడుతూ సాధ్యమైనంత త్వరగా 510 జీవో పరిష్కారం దిశగా కొనసాగుతుందని ఉద్యోగులకు హామీ ఇవ్వడం జరిగింది. పల్లె దావఖాన వైద్యాధికారి పుట్ట మహేందర్ రావు మాట్లాడుతూ పల్లె దవ ఖాన వైద్యధికారులకు డెసిగ్నేషన్ చేంజ్ చేయాలని, 30% పి.ఆర్.సి ఆడ్ చేయాలని ప్రస్తుతం వాళ్లకు 40000/- వస్తుందని పి.ఆర్.సీ ఆడ్ చేస్తే 52,000 వేతనం వస్తుందని వెంటనే పి.ఆర్.సి యాడ్ చేసి ఏరియాస్ రూపంలో వేతనాలు పెంచి ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఎన్ హెచ్ ఎం రాష్ట్ర కౌన్సిల్ మెంబెర్ నూర సంపత్ కుమార్, మురళి, సందీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మా అనాధ ఆశ్రమంలో ఘనంగా ఫాదర్స్ డే వేడుకలు

### -మా స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు మల్లు గారి నర్స గౌడ్ గారు



ప్రజా స్వేచ్ఛ ప్రతినిది-గంభీరావుపేట

సృష్టిలో అమ్మ జన్మను ఇస్తే నాన్న జీవితాన్ని ఇస్తాడు. తప్పటడుగుల నుండి తోడై తడబాటు లేకుండా జీవిత ప్రయాణానికి దిక్సూచిగా నిలిచే వారే నాన్న. నాన్నంటే భవిష్యత్తు నాన్నంటే మార్గదర్శి నాన్న అంటే అనురాగం నాన్నంటే అండ నాన్నంటే భరోసా ఓర్పు ఓదార్పు నాన్నే అన్ని నాన్నే దైవం. సమాజంలో సమూన్నత స్థానములో నిలవాల్సిన నాన్నలు ఆఖరి మజిలీలో ఓంటరై ఓదార్చేవారు లేక బిక్కు బిక్కు మంటూ నిరాశ నిస్పృహాల నుండి నిలువెత్తు ధైర్యాన్ని ఇస్తూ నాన్నలకే తానే నాన్నై వేలు పట్టి నడిపిస్తూ నాన్నలను మురిపింప చేస్తున్నారు. మా అనాధ నిర్వాహకులు మల్లు గారి నర్సయ్య గౌడ్..

## గంభీరావుపేటలోఎస్సై రామ్మోహన్ ఆధ్వర్యంలో మండల స్థాయి క్రికెట్ పోటీలు ప్రారంభం

ప్రజా స్వేచ్ఛ ప్రతినిది గంభీరావుపేట



గంభీరావుపేట మండల కేంద్రంలో కేజీ టు పీజీ గ్రౌండ్ ఆవరణలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో గంభీరావుపేట మండలంలోని పలు గ్రామాల లోని క్రికెట్ టోర్నమెంటును స్థానిక ఎస్సై ఆధ్వర్యంలో ప్రారంభించడం జరిగింది ఇట్టి సందర్భంగా స్థానిక ఎస్సై గారు పలు గ్రామాల నుంచి విచ్చేసిన క్రికెట్ టీం కెప్టెన్ మరియు ఆటగాళ్లను పరిచయం చేసుకోవడం జరిగింది తర్వాత బ్యాటింగ్ చేతబట్టి రెండు సిక్సులు బాది క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించడం జరిగింది ఇట్టి టోర్నమెంట్ కార్యక్రమంలో ఎస్సై గారు ఏఎస్ఐ గారు హెడ్ కానిస్టేబుల్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# అంతరాలు పోవాలంటే ప్రభుత్వ బడులు నిలబడాలి





నల్గొండ ప్రజా స్వేచ్ఛ ప్రతినిది

నల్లగొండ మండలంలోని ప్రాథమికోన్నత పాఠశాల చందనపల్లిలో సెకండరీ గ్రేడ్ టీచర్ గా పనిచేస్తున్న శ్రీమతి వసంత రేణుక పదవి విరమణ సన్మాన మహోత్సవ కార్యక్రమం ఈరోజు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గౌరవ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి హాజరు కావడం జరిగింది. వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ వసంత రేణుక గారు 38 సంవత్సరాలు ఉపాధ్యాయ వృత్తిలో నిబద్ధతతో పని చేస్తూ ఒక మంచి ఉపాధ్యాయురాలుగా విద్యార్థులకు చక్కని బోధన అందిస్తూ విద్యార్థులను ఉత్తమ భావి భారత పౌరులుగా తీర్చిదిద్దడంలో తనదైన శైలిని ప్రదర్శించిందని వారి సేవలను కొనియాడారు. అంత మాత్రమే కాకుండా అభివృద్ధి చెందిన అమెరికా లాంటి దేశాలలో 91 శాతం మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్నారని అక్కడ చదువుల్లో అంతరాలు లేవని విద్య మరియు ఆరోగ్యం ప్రభుత్వ ఆధీనంలో ఉన్నప్పుడే ఆ దేశాలు అభివృద్ధి చెందుతాయని లేకుంటే ప్రభుత్వ విద్య కనుమరుగవుతుందని, పేద విద్యార్థులకు అందని ద్రాక్షగా మారుతుందని ఎంత ఎక్కువ డబ్బును తీసుకుంటే అంత ఎక్కువగా చదువు వస్తుందనే భ్రమలో విద్యార్థుల తల్లిదండ్రులు ఉన్నారని విద్యావ్యవస్థను కమర్షియల్ మార్చే రాష్ట్రాలలో తెలంగాణ రాష్ట్రం ముందు వరుసలో ఉన్నదని ఎల్కేజీ చదువుతున్న విద్యార్థులకు ఐదు లక్షల ఫీజులు తీసుకునే ఇంటర్నేషనల్ స్కూల్స్ కూడా మన హైదరాబాదులో ఉన్నాయని ఇలాంటి వ్యవస్థ పోవాలంటే అంతరాలు లేని చదువు ఉండాలని అప్పుడే ప్రభుత్వ పాఠశాలలు బాగుపడతాయని వారు అన్నారు. అంత మాత్రమే కాకుండా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, మహాత్మ జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలే వారి ఆశయాలతో ఆదర్శలతో నేటి ఉపాధ్యాయులు పనిచేయాలని వసంత రేణుక ని ఆదర్శంగా తీసుకొని ప్రతి ఉపాధ్యాయుడు నిబద్ధతతో పనిచేయాలని ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయడానికి విద్యార్థుల నమోదు పెంచడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని వారు ఉపాధ్యాయులకు పిలుపునివ్వడం జరిగింది. అదేవిధంగా నల్లగొండ మండలంలోని చందన పల్లి పాఠశాల ఒక ఆదర్శ పాఠశాల గా ఉన్నదని వేసవి సెలవుల్లో సైతం విద్యార్థుల కొరకు స్పోకెన్ ఇంగ్లీష్ తరగతులు నిర్వహించిన ఘనత ఈ పాఠశాలకు ఉన్నదని, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ముదిరెడ్డి రాజశేఖర్ రెడ్డి చేస్తున్న కృషిని వారు ఈ సందర్భంగా అభినందించారు. అదేవిధంగా ఈ కార్యక్రమానికి మాజీ పార్లమెంట్ సభ్యుడు బడుగుల లింగయ్య యాదవ్ హాజరై ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం చేయడానికి ఉపాధ్యాయులు కృషి చేయాలని ఒక మంచి క్రమశిక్షణ కలిగిన ఉపాధ్యాయురాలుగా రేణుక వసంత పనిచేశారని వారి పని విధానం నేటి ఉపాధ్యాయులకు ఆదర్శమని వారి భావి జీవితం విద్యార్థుల కొరకు సమాజ సేవ కొరకు ఉపయోగపడాలని ఆకాంక్షించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ముదిరెడ్డి రాజశేఖర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి కత్తుల అరుంధతి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ పాలడుగు పద్మ, ప్రాదేశిక సభ్యురాలు పెద్ది ఇందిరమ్మ, మాజీ సర్పంచి సురిగి మణెమ్మ, టీ.ఎస్ యు.టి.ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎడ్ల సైదులు, జిల్లా కార్యదర్శి గేర నర్సింహ, టీఎస్ యుటిఎఫ్ నల్లగొండ మండల బాధ్యులు జంపాల మీనయ్య, రాగి రవీందర్, వివిధ సంఘాల నాయకులు బిక్షం గౌడ్, పాపిరెడ్డి, శ్రీరాములు, పాఠశాల ఉపాధ్యాయులు ఇంద్రసేనారెడ్డి, రమణమ్మ ఎల్లయ్య, శ్రీనివాస్ రెడ్డి, శారద మరియు రేష్మా బేగం మొదలైన వారు పాల్గొన్నారు.

## మసనం లక్ష్మయ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో మైనారిటీ సోదరులకు బక్రీద్ సరుకుల పంపిణీ


చౌటుప్పల్ ప్రజా స్వేచ్ఛ ప్రతినిది

చౌటుప్పల్ మున్సిపాలిటీ 11 వార్డులో శ్రీ మసనం లక్ష్మయ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో చైర్మన్ మసనం శ్రీనివాస్ వారి కుటుంబ సభ్యులు మైనార్టీ సోదరుల బక్రీద్ పండుగ సందర్భంగా నిత్యవసర సరుకుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎంపీపీ చిక్క నరసింహ పాల్గొని వారు మాట్లాడుతూ చౌటుప్పల్ మొట్టమొదటి సర్పంచ్ అయినటువంటి మసనం లక్ష్మయ్య వారి మనవడు మసనం శ్రీనివాస్ ఇంత మంచి కార్యక్రమాన్ని నిర్వహించినందుకు నా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు, అనంతరం మసనం శ్రీను మాట్లాడుతూ మా తాత అయినటువంటి మసనం లక్ష్మయ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో మైనార్టీ సోదరులకు బక్రీద్ సందర్భంగా నిత్యవసర సరుకుల పంపిణీ చేయడం ఆనందాన్ని కలిగించిందన్నారు



మునుముందు ఎన్నో సేవలు చేసి మా తాత పేరు చిరాస్థాయిగా ఉండేలా చూస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చిక్క నరసింహ,కోడి కృష్ణ, ఫౌండేషన్ సభ్యులైనటువంటి మసనం సబితా, మసనం మమత, మసనం వేణు, గుండు తిరుమలేష్, శ్రీకాంత్, మైనార్టీ సోదరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నేరేడుచర్ల లో దొంగల బీభత్సం 1,80,000 వేల బంగారం వెండి వస్తువులు అపహరణ.



నేరేడుచర్ల ప్రజా స్వేచ్ఛ ప్రతినిది

నేరేడుచర్ల పట్టణం లోని కనకదుర్గమ్మ గుడి వద్ద సొంతంగా ఇల్లు కలిగినటువంటి బుర్రి అప్పయ్య తండ్రి సైదులు వయసు: 31 సం.లు అను అతను తేదీ: 12.06.2024 ఉదయం 11-00 గంటల సమయంలో తన ఇంటికి తాళం వేసి అత్తగారింటికి వెళ్లి తిరిగి ఆదివారం తేదీ : 16.06.2024 రోజున మధ్యాహ్నం 12-00 గంటలకు వచ్చినాడు. అతను ఊరు వెళ్లిన సమయంలో గుర్తు తెలియని దొంగలు తన ఇంటి తాళాలు పగలగొట్టి ఇంట్లో ఉన్న సుమారు 5 తులాల బంగారు వస్తువులు, వెండి సామాగ్రి మరియు ఒక ఒక హోమ్ థియేటర్ ను (అపహరించిన దొంగలు) దొంగిలించుకొని వెళ్ళినారు. అట్టి వస్తువుల విలువ మొత్తం రూ. 1,80,000/- గా కలదు. బుర్రి అప్పయ్య దరఖాస్తు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టనైనదని నేరేడుచర్ల ఎస్సై రవీంద్ర నాయక్ తెలిపారు.

# ఐలు శిక్షణ తరగతుల్లో పాల్గొన్న వేములవాడ న్యాయవాదులు..

ప్రజా స్వేచ్ఛ ప్రతినిది- వేములవాడ

ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఐలు) రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 15 ,16 తేదీలలో రంగారెడ్డి జిల్లా కోర్టు ఆవరణలో న్యాయవాదులకు నూతన చట్టాలపై శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగింది. ఈ శిక్షణా తరగతులకు వేములవాడ బార్ అసోసియేషన్ తరపున న్యాయవాదులు పాల్గొన్నారు. ఈ శిక్షణలో వృత్తి మెళుకువలు, రాబోయే కొత్త క్రిమినల్ చట్టాలపై అవగాహన కల్పించారు.



Printed, published and Owned by Tarigoppula Mahender, Printers Karshak Art Printers,Hyderabad
and Published by office 2-6-376, Jaipuri Colony, Nagole Village, Uppal Mandal, District Ranga Reddy,Post GSI, 500068-Telangana
RNI No. APTEL/2012/46853. E Mail. ID: prajaswecha@gmail.com, Web Site, www.prajaswecha.com cell 9381910611,7989289492